కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 29, మార్చి 2026 | 16 పేజీలు

## కోటి ఇండ్లలో సోలార్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటే.. మోది సర్కార్



# లక్ష్యం

### కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

జమ్మికుంటప్రూజురాబాద్, ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత కొన్ని సంవత్సరాలుగా మారుతున్న విద్యుత్ అవసరాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం అవకాశం ఉన్న చోట్ల సోలార్ పవర్ జనరేషన్ కోసం ఏర్పాటు చేసుకున్న వారికి సబ్సిడి ఇస్తుంది. అందులో భాగంగానే గత నాలుగు సంవత్సరాలుగా జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారులు బచ్చు తిరుపతి, కంకణాల సురేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సహాకారంతో కార్తికేయ సోలార్ సిస్టంను అవసరం ఉన్నవారికి గ్రామాల నుండి పట్టణాల వరకు ఇన్స్టాలేషన్ చేస్తున్నారు. అందులో భాగంగానే శనివారం కరీంనగర్ పట్టణంలోని బిజెపి పార్టీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ తన సొంత ఇంటిపై 5కెవి విద్యుత్ ఉత్పాదన జరిగే సోలార్ ప్లాంట్‌ను జమ్మికుంట పట్టణానికి చెందిన కార్తికేయ సోలార్ కంపెనీ వారు ఏర్పాటు చేయడంతో బండి సంజయ్ సోలార్ ప్లాంట్‌ను ప్రారంభించారు.

2లో

### జగిత్యాల జిల్లాలో గ్యాస్, పెట్రోల్ కొరత లేదు

# వదంతులు నమ్మవద్దు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లాలో ఎల్‌పిజి గ్యాస్, పెట్రోల్, డీజిల్ ఉత్పత్తులకు ఎటువంటి కొరత లేదని, సరఫరా వ్యవస్థ సాధారణంగానే కొనసాగుతోందని జిల్లా యంత్రాంగం ఒక ప్రకటనలో తెలిపింది. సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. గృహ అవసరాలకు వినియోగించాల్సిన సిలిండర్లను నిబంధనలకు విరుద్ధంగా వాడుతున్న వారిపై పౌరసరఫరాల శాఖ, పోలీసు శాఖలు కఠిన చర్యలు చేపట్టాయి.

2లో

- 52 మందిపై 6ఏ కేసులు నమోదు, సిలిండర్ల జప్తు
- జిల్లా యంత్రాంగం స్పష్టత వినియోగదారులకు భరోసా




# కాలువపై జనతా కబ్జా...

- విచారణకు ఎక్సైజ్ శాఖ ఆదేశం..
- నోటీసులు జారీ చేస్తాం
- మున్సిపల్ కమిషనర్ నిబంధనలు తుంగలో తొక్కి నిర్మాణం..
- వార్తా కథనానికి అధికారుల స్పందన

2లో

సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త పట్టణంలోని ప్రధాన కాలువను ఆక్రమించి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన జనతా బార్ వ్యవహారం ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ప్రభుత్వ భూమిని, నీటి ప్రవాహ మార్గాన్ని కబ్జా చేసి ఇంత పెద్ద ఎత్తున నిర్మాణం జరుగుతున్నా అధికారులు ఎందుకు మోనంగా ఉన్నారంటూ వస్తున్న వార్తా కథనానికి అధికార యంత్రాంగం ఎట్టకేలకు స్పందించింది. అటు మున్సిపల్ విభాగం, ఇటు ఎక్సైజ్ శాఖ ఈ అక్రమ కట్టడంపై విచారణను వేగవంతం చేశాయి. కాలువ ఆక్రమణపై మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా, కాలువ పై షెడ్ నిర్మించారని కమిషనర్ స్పష్టం చేశారు.




## సమస్యల వలయంలో

# జీడీకే॥ ఇంక్లైన్

గోదావరిఖని ,ప్రభాతవార్త: జీడీకే॥ ఇంక్లైన్ గనిలో ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. కనీస మౌలిక సదుపాయాల నుంచి భద్రతా చర్యల వరకు అనేక అంశాల్లో యాజమాన్యం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని కార్మికులు ఆరోపిస్తున్నారు. మౌలిక సౌకర్యాల లేమి గనిలో పనిచేస్తున్న ఉద్యోగులకు అవసరమైన కనీస సదుపాయాలు కూడా అందుబాటులో లేవని కార్మికులు వాపోతున్నారు. తాగునీరు, విశ్రాంతి స్థలాలు, శుచిత వంటి అంశాల్లో తీవ్ర లోపాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. పరిసరాల పరిశుభ్రతలో నిర్లక్ష్యంం గని పరిసర ప్రాంతాలు అస్వచ్ఛంగా మారాయని, దీనిపై పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందించినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.

2లో

- మౌళిక సౌకర్యాల లేమి
- పరిసరాల పరిశుభ్రతలో నిర్లక్ష్యం
- జంతువుల బెడదతో ఇబ్బందులు
- అండర్ గ్రౌండ్‌లో తీవ్రమైన సమస్యలు
- గాలి సరఫరా లోపంతో అనారోగ్యాలు
- భద్రతా ప్రమాణాల లోపం

### కోటి ఇండ్లలో సోలార్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటే..

# మోడి సర్కార్ లక్ష్యం..

**కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత కొన్ని సంవత్సరాలుగా మారుతున్న విద్యుత్ అవసరాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం అవకాశం ఉన్న చోట్ల సోలార్ పవర్ జనరేషన్ కోసం ఏర్పాటు చేసుకున్న వారికి సబ్సిడి ఇస్తుంది. అందులో భాగంగానే గత నాలుగు సంవత్సరాలుగా జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారులు బచ్చు తిరుపతి, కంకణాల సురేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సహాకారంతో కార్తికేయ సోలార్ సిస్టంను అవసరం ఉన్నవారికి గ్రామాల నుండి పట్టణాల వరకు ఇన్స్టలేషన్ చేస్తున్నారు. అందులో భాగంగానే శనివారం కరీంనగర్ పట్టణంలోని బిజెపి పార్టీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ తన సొంత ఇంటిపై 5కెవి విద్యుత్ ఉత్పాదన జరిగే సోలార్ ప్లాంట్‌ను జమ్మికుంట పట్టణానికి చెందిన కార్తికేయ సోలార్ కంపెనీ వారు ఏర్పాటు చేయడంతో బండి సంజయ్ సోలార్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ యాజమాన్యాలు సోలార్ విద్యుత్ ఉత్పాదనపై అవగాహన పెంచుకుని కేంద్ర సర్కార్ ప్రధాని మోది ఏర్పాటు చేసిన సోలార్ వ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలని బండి సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోలార్ ప్యానల్‌పై సబ్సిడితో పాటు అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో 80శాతం లోన్ లభిస్తుందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు విద్యుత్ ఆర్థిక భారం పడకుండా సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి కుటుంబం విద్యుత్‌ను ప్రభుత్వం నుండి కొనే స్థాయి నుండి విద్యుత్ శాఖకు విద్యుత్‌ను అమ్మే స్థాయికి రావాలని బండి సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. జమ్మికుంట కార్తికేయ సోలార్ ప్లాంట్ వారు తనను సంప్రదించిన వెంటనే కరీంనగర్‌లోని తన ఇంటిపై సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో గ్రామపంచాయితీలో ఉన్న వార్డు మెంబర్‌లు మొదలుకుని, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, కార్పోరేటర్లు, ప్రజాప్రతినిధులు తమ ఇళ్లపై సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకుని ఆదర్శంగా నిలవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. కోటి ఇండ్లపై సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేయడమే మోది సర్కార్ ప్రధాన లక్ష్యమన్నారు. అందుకోసం 75వేల కోట్లకుపైగా కేంద్ర సర్కార్ నిధులను కేటాయించనట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికి సోలార్ వ్యవస్థపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రధాని మోది పిలుపుమేరకు తన ఇంటిపై సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ప్రముఖ వ్యాపారులు బచ్చు తిరుపతి, కంకణాల సురేందర్ రెడ్డి, టిజిరెడ్‌కో అధికారులు, పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# కాలువపై జనతా కబ్జా...

**విచారణకు ఎక్సైజ్ శాఖ ఆదేశం..**

**నోటీసులు జారీ చేస్తాం**

**మున్సిపల్ కమిషనర్ నిబంధనలు తుంగలో తొక్కి నిర్మాణం..**

**వార్తా కథనానికి అధికారుల స్పందన**




**సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త** పట్టణంలోని ప్రధాన కాలువను ఆక్రమించి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన జనతా బార్ వ్యవహారం ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ప్రభుత్వ భూమిని, నీటి ప్రవాహ మార్గాన్ని కబ్జా చేసి ఇంత పెద్ద ఎత్తున నిర్మాణం జరుగుతున్నా అధికారులు ఎందుకు మోనంగా ఉన్నారంటూ వస్తున్న వార్తా కథనానికి అధికార యంత్రాంగం ఎట్టకేలకు స్పందించింది. అటు మున్సిపల్ విభాగం, ఇటు ఎక్సైజ్ శాఖ ఈ అక్రమ కట్టడంపై విచారణను వేగవంతం చేశాయి. కాలువ ఆక్రమణపై మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా, కాలువ పై షెడ్ నిర్మించారని కమిషనర్ స్పష్టం చేశారు. అలాగే అక్కడ మ్యాపులో రోడ్ ఉందని "ప్రజా ఆస్తులను కబ్జా చేస్తే సహించేది లేదు. వెంటనే వివరణ కోరుతూ బార్ యజమానికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తాం. సంతృప్తికరమైన సమాధానం రాకపోతే తక్షణమే కూల్చివేత చర్యలు చేపడతాం" అని ఆయన హెచ్చరించారు. కాలువ ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఏ నిర్మాణాన్ని వదిలిపెట్టబోమని తేల్చి చెప్పారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం: ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ మరోవైపు, కాలువపై ఉన్న నిర్మాణానికి మద్యం అమ్మకాల అనుమతులు (లైసెన్స్) ఎలా ఇచ్చారనే విమర్శలపై ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ స్పందించారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపి నివేదిక సమర్పిస్తాం. ఒకవేళ కాలువను కబ్జా చేసినట్లు తేలితే, చట్టపరమైన చర్యలతో పాటు లైసెన్స్ రద్దుకు కూడా వెనకాడం" అని తెలిపారు. ఎక్సైజ్ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయి నివేదికను పునఃసమీక్షిస్తామని ఆయన పేర్కొన్నారు. వార్త దినపత్రికలో వచ్చిన కథనంతో స్పందించి, కబ్జాపై కదిలిన అధికారుల తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కేవలం నోటీసులకే పరిమితం కాకుండా, కాలువను పూర్వస్థితికి తీసుకువచ్చి ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# అక్రమాలకు అడ్డుకట్ట

**గ్యాస్ బుకింగ్ మరింత పటిష్టం**

**ఈ కేవైసీకి ఈ నెల 31 తుది గడువు**

**క్యూ కడుతున్న వినియోగదారులు**

**గృహ వినియోగదారులకు నిబంధనలు వర్తింపు**

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** గ్యాస్ బుకింగ్ చేసుకునే విధానంలో నూతన ప్రక్రియకు కేంద్ర ప్రభుత్వం తెరలేపింది. గ్యాస్ కొరత కారణంగా అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ కేవైసీ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పటికే యుద్ధం కారణంగా గ్యాస్ అందని పరిస్థితి నెలకొంది. గ్యాస్ గోడౌన్స్ వద్ద వినియోగదారులు బారులు తీరుతున్నారు. ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా గ్యాస్ కొరత ఏర్పడింది. ప్రభుత్వం మాత్రం గ్యాస్ కొరత లేదంటున్నప్పటికీ క్షేత్రస్థాయిలో కొరత కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఇంతకుముందు గ్రామాల్లో డోర్ డెలివరీ చేయగా ప్రస్తుతము వినియోగదారులు గ్యాస్ గోడౌన్స్ వద్దకు వచ్చి గ్యాస్ తీసుకెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. గ్యాస్ సిలిండర్ పొందాలంటే బుకింగ్ నిమిత్తం గృహ వినియోగదారులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని కేంద్ర ప్రభుత్వము ఆదేశాలు జారీ చేసింది. ఇంతకుముందు ఈ కేవైసీ గ్యాస్ రాయితీ పొందేందుకు మాత్రమే చేయించుకోగా ప్రస్తుతము గ్యాస్ బుకింగ్ చేయించుకోవాలన్న ఈ కేవైసీ చేయించుకోవాలని కేంద్ర ప్రభు త్వం ఆదేశించింది. ఈనెల 31 లోపు ఈ కేవైసీ చేయించుకోవలసి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వము గడువు ఈనెల 31గా విధిస్తూ పేర్కొంది. దీంతో గ్యాస్ కార్యాలయాల వద్ద గృహ వినియోగదారులు ఈ కేవైసీ చేయించుకునేందుకు క్యూ కడుతున్నారు. మీసేవ కేంద్రాలతో పాటు గ్యాస్ ఏజెన్సీలలో కూడా ఈ కేవైసీ చేయించు కునేందుకు వినియోగదారులు వెళ్తున్నారు. ఈ కేవైసీ చేయించుకోని వారు మాత్రమే ప్రస్తుతము చేయించుకోవాలి. గృహ వినియోగదారులకు మాత్రమే ఈ నిబంధన వర్తిస్తుంది. ఉమ్మడి జిల్లాలో ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, దీపం గ్యాస్ కనెక్షన్లు, సాధారణ కనెక్షన్లు ఉన్నాయి. గ్యాస్ కొరత ఉండటంతో ఇష్టానుసారం బుకింగ్ చేస్తూ కొందరు సిలిండర్లను పక్కదారి పట్టిస్తూ బ్లాక్‌లో అమ్ముతున్నట్లు గుర్తించిన అధికారులు అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ కేవైసీ విధానాన్ని ప్రవేశ పెట్టారు. పీఎం యువై వినియోగదారులు ఈ ప్రక్రియను సంవత్సరానికి ఒకసారి చేయాలి. అది కూడా ఏడు సిలిండర్లు కొనుగోలు చేసి తర్వాత రాయితీ పొందడానికి మాత్రమే పూర్తి చేయాల్సి ఉంటుంది. గ్రామాల్లో మృతి చెందిన వారి పేరును ఉన్న బుక్స్ పై బుకింగ్ చేస్తున్నారు. అంతేకాకుండా వలస వెళ్లిన వారి పేరుతో ఉన్న కనెక్షన్లపై సిలిండర్లను బుక్ చేస్తున్నారు. ఈ అక్రమాలను అడ్డుకట్ట వేసేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ కేవైసీ విధానం ప్రవేశపెట్టింది. మొబైల్ యాప్ ద్వారా ఈ ప్రక్రియను ఉచితంగా చేసుకోవచ్చు. మొబైల్ కు ఆధార్ లింకు తప్పనిసరిగా ఉండాలి. ఈ కేవైసీ చేయించుకొని వారు వెంటనే చేయించుకోవాలని సంబంధిత శాఖ అధికారులు అంటున్నారు. లేని పక్షంలో రాయితీ తోపాటు బుకింగ్ చేసుకునే అవకాశం కోల్పోతారని పేర్కొన్నారు.







# సమస్యల వలయంలో జీడీకే11 ఇంక్లైన్

**మౌళిక సౌకర్యాల లేమి**

**పరిసరాల పరిశుభ్రతలో నిర్లక్ష్యం**

**జంతువుల బెడదతో ఇబ్బందులు**

**అండర్ గ్రౌండ్‌లో తీవ్రమైన సమస్యలు**

**గాలి సరఫరా లోపంతో అనారోగ్యాలు**

**భద్రతా ప్రమాణాల లోపం**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** జీడీకే11 ఇంక్లైన్ గనిలో ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. కనీస మోలిక సదుపాయాల నుంచి భద్రతా చర్యల వరకు అనేక అంశాల్లో యాజమాన్యం నిర్లక్షయం ప్రదర్శిస్తున్నదని కార్మికులు ఆరోపిస్తున్నారు. మోలిక సౌకర్యాల లేమి గనిలో పనిచేస్తున్న ఉద్యోగులకు అవసరమైన కనీస సదుపాయాలు కూడా అందుబాటులో లేవని కార్మికులు వాపోతున్నారు. తాగునీరు, విశ్రాంతి స్థలాలు, శుచిత వంటి అంశాల్లో తీవ్ర లోపాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. పరిసరాల పరిశుభ్రతలో నిర్లక్షయం గని పరిసర ప్రాంతాలు అస్వచ్ఛంగా మారాయని, దీనిపై పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందించినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. జంతువుల బెడదతో ఇబ్బందులు ఉద్యోగులు భోజనం చేసే సమయంలో కోతులు, కుక్కలు విరుచుకుపడుతున్నాయని, దీంతో భయాందోళనల మధ్య ఆహారం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అండర్ గ్రౌండ్‌లో తీవ్రమైన సమస్యలు గని భూగర్భ భాగంలో పరిస్థితులు మరింత దారుణంగా ఉన్నాయని కార్మికులు పేర్కొన్నారు. అక్కడ పని చేయడం రోజురోజుకు కష్టసాధ్యంగా మారుతోందని తెలిపారు. గాలి సరఫరా లోపంతో అనారోగ్యాలుఎల్‌హెచ్‌డీ విభాగంలో సరైన గాలి సరఫరా లేకపోవడం వల్ల కార్మికులు శ్వాసకోశ సంబంధిత సమస్యలకు గురవుతున్నారని ఆరోపించారు. పని ఒత్తిడి కూడా ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులకు సౌకర్యాల కొర తగనిలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు క్రచ్‌లు, విశ్రాంతి గదులు, ప్రత్యేక మరుగుదొడ్లు లేకపోవడం తీవ్ర సమస్యగా మారింది. ఈ అంశంపై యాజమాన్యం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. భద్రతా ప్రమాణాల లోపం ఆధునిక యంత్రాలతో ఉత్పత్తి పెంచుతున్నప్పటికీ కార్మికుల భద్రతపై సరైన దృష్టి పెట్టడం లేదని ఆరోపిస్తున్నారు. రక్షణ చర్యలు లేమితో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి కార్మికులు పలుమార్లు సమస్యలు వెల్లడించినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. సమస్యల పరిష్కారంలో యాజమాన్యం చొరవ చూపకపోవడం కార్మికుల్లో అసంతృప్తిని పెంచుతోంది. 21 డిమాండ్లు పెండింగ్ లోనే స్థానిక సమస్యలకు సంబంధించిన 21 డిమాండ్లు ఇప్పటికీ పరిష్కారం కాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. వెంటనే చర్యలు తీసుకోవాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

# జగిత్యాల జిల్లాలో గ్యాస్, పెట్రోల్ కొరత లేదు వదంతులు నమ్మవద్దు

**52 మందిపై 6ఏ కేసులు నమోదు, సిలిండర్ల జప్తు**

**జిల్లా యంత్రాంగం స్పష్టత. వినియోగదారులకు భరోసా**

మొదటిపేజీ తరువాయి

జిల్లావ్యాప్తంగా జరిపిన తనిఖీల్లో అక్రమంగా గ్యాస్ వాడుతు న్న52 మందిపై 6ఏ కేసులు నమోదు చేసి,ఆ సిలిండర్లను జప్తు చేసినట్లు అధికారులు వెల్లడించారు.పెట్రోల్ బంకులను కూడా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని,అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో 3,44,088 ఎల్‌పిజి కనెక్షన్లు ఉండగా ప్రతిరోజూ సగటున 4,135 సిలిండర్ల డెలివరీ జరుగుతోందని,అన్ని గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బంకుల్లో తగినంత స్టాక్ అందుబాటులో ఉందన్నారు.వినియోగదారులు తమ బుకింగ్ స్థితిని ఆన్‌లైన్‌లో లేదా సంబంధిత ఎల్‌పిజి యాప్ ద్వారా స్వయంగా తనిఖీ చేసుకోవచ్చని. సమాచారం లేదా ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్.8886808092 ను సంప్రదించాలని అధికారులు కోరారు.కృత్రిమ కొరత సృష్టించే వారిపై నిఘా ఉందని,వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

# సింగరేణి కార్మికుల రక్తం చెమటగా మార్చి దేశ ఉత్పత్తికి అంకితం

## జీడికే టు ఇంక్లైన్‌లో నల్ల సూరీల సమరం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ మిర్యాల రాజి రెడ్డి గారు ఈరోజు జీడికే టు ఇంక్లైన్ గని చేరుకుని కార్మికులను ఉద్దేశించి ఆగ్రహంగా మాట్లాడారు. "రక్తాన్ని చెమటగా మార్చి దేశ ఉత్పత్తికి వెలుగు తీసే సింగరేణి కార్మికులకు న్యాయం చేయాలి" అంటూ డిమాండ్ చేశారు.ప్రతి నెల వైద్య పరీక్షలు.. వారసులకు వెంటనే ఉద్యోగాలుప్రతి నెల వైద్య పరీక్షల పల్లెలు నిర్వహించాలని, అనారోగ్యంతో విధులు చేయలేని కార్మికుల వారసులకు తక్షణమే ఉద్యోగ నియామకాలు జారీ చేయాలని రాజి రెడ్డి కోరారు. జులై, నవంబర్ నెలల్లో అర్హులైన అనారోగ్య కార్మికులకు పరీక్షలు నిర్వహించకపోవడాన్ని ఖండించారు. వారికి తిరిగి వెంటనే పల్లెలు చేపట్టాలని సూచించారు. సింగరేణి నిర్వాహకులు, రాష్ట్ర కాంగ్రెస్ పాలిత ప్రభుత్వం వైద్య పరీక్షల పల్లెలను రద్దు చేయడానికి కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. రెండేళ్లుగా ఎదురుచూస్తున్న రెండు వేలకు పైగా కార్మికులకు న్యాయం కల్పించాలని, విచారణలుపేరు మార్పుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన ఐదు వేల కోట్ల రూపాయల బకాయిలు తక్షణం రాబట్టాలని కోరారు.ఎన్నికల మోసాలు.. కేసీఆర్ కాలంలో వేలాది ఉద్యోగాలుఎన్నికల సమయంలో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ సంఘాలు ఇచ్చిన హామీలు మోసపోయాయని, శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో వేలాది కార్మికులకు వైద్య పరీక్షల ద్వారా ఉద్యోగాలు కల్పించామని గుర్తు చేశారు. టీబీజీకేఎస్ మాత్రమే కార్మిక హక్కులు రక్షించగలదని పేర్కొన్నారు. విచారణ పేరుతో పల్లెలు నిలిపివేయకూడదని, తప్పులు ఉంటే దోషులను శిక్షించాలని హెచ్చరించారు.

# హైదరాబాద్ రోడ్డు ప్రమాదం లో సాఫ్ట్ వేర్ ఉద్యోగి మృతి

## -సెంటనరీకాలనీ కార్మిక క్షేత్రంలో విషాదం

రామగిరి ప్రభాతవార్త:

హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో రామగిరి మండలం సెంటినరీకాలనీకి చెందిన యువకుడు గట్ల సాయిచరణ్ శనివారం మృతి చెందాడు. ఈ ఘటనతో సెంటనరీ కాలనీ లో విషాద ఛాయలు నెలకొన్నాయి.సెంటినరీ కాలనీలో సంఘమిత్ర సూపర్ మార్కెట్ నిర్వహిస్తున్న గట్ల సంపత్ రెడ్డి కుమారుడైన సాయిచరణ్ హైదరాబాద్‌లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. శుక్రవారం నగరంలో స్కూటీపై ప్రయాణిస్తుండగా వాహనం అదుపు తప్పి స్కిడ్ కావడంతో అతను తీవ్రంగా కిందపడి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించారు.అయితే గాయాలు తీవ్రమైన కారణంగా చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం సాయిచరణ్ మృతి చెందాడు. కుమారుడి ఆకస్మిక మరణంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ విషయం తెలిసిన సెంటినరీ కాలనీ ప్రజలు, స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.



మృతుడు స్వగ్రామం పెద్దపల్లి జిల్లాలోని ఎలిగేడు మండలం బురాన్ మియాపేట్ గా కుటుంబ సభ్యులు తెలిపారు. సాయిచరణ్ అంత్యక్రియలు ఆదివారం స్వగ్రామం బురాన్ మియాపేట్‌లోనే నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. యువకుడి మృతితో కుటుంబంతో పాటు స్థానికులు కూడా తీవ్ర విషాదంలో మునిగిపోయారు. చురుకైన స్వభావం, మృదు స్వభా వంతో అందరితో కలిసిమెలిసి ఉండే సాయిచరణ్ ఆకస్మిక మృతితో కాల నీలో విషాద వాతావరణం నెలకొంది. చిన్న వయసులోనే కుటుంబానికి తోడుగా నిలవాలని ఆశయాలు పెట్టుకున్న యువకుడు ఇలా రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం అందరినీ కలచివేసింది.

# దోపిడీ కేసులో నిందితుని అరెస్ట్

కరీంనగర్ క్రైమ్ ప్రభాతవార్త:

కొత్తపల్లి మండలం కాజీపూర్ లో దోపిడీకి పాల్పడిన నిందితున్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొత్తపెల్లి పోలీసుల కథనం మేరకు కాజీపూర్ కు చెందిన గడ్డం మాధవి అనే మహిళ పశువులను మేతకు తీసుకొని వెళ్ళగా అదే గ్రామానికి చెందిన సుంకే శ్రీధర్ మాధవి పై దాడి చేసి ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడు దొంగిలించుకుని పరారయ్యాడు. ఈ ఘటనపై మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన కొత్తపెల్లి ఎస్ హెచ్ ఓ సోహం సునీల్ నిందితుడు శ్రీధర్ ను అదుపులోకి తీసుకొని రికవరీ చేశారు. నిందితుడు శ్రీధర్ ను కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించడంతో కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రం శివారులోని జారుడుబంమూలమాలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీగ్రాయాలయ్యాయి. వివరాలు. రుద్రంగి వైపు నుంచి కోరుట్ల వైపు వెళుతున్న టి జి 23 టి 2056 గల టిప్పర్, కోరుట్ల వైపు నుంచి రుద్రంగికి వైపుకు వస్తున్న టీఎస్ 21 ఎల్ 0796 గల బైక్ రుద్రంగి మండకేంద్రం శివారులోని జారుడుబండ మూలమాలుపు వద్ద డీ కొనగా బైక్ పై ఉన్న జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం గంభీర్ పూర్ గ్రామానికి చెందిబూస గంగాధర్ అనే వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు అంబులెన్స్‌కి ఫోన్ చేయగా హుటాహుటిన కోరుట్లలోని ఆసుపత్రికి తరలించారు.

# జిల్లాలో సమృద్ధిగా పెట్రోల్, డీజిల్ నిల్వలు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జిల్లాలో సమృద్ధిగా పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లాలోని ఇంధన నిల్వలపై ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారుల నివేదికల ఆధారంగా ఆయన వివరాలను వెల్లడించారు. కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని 108 పెట్రోల్ బంకుల్లో ఇంధన సరఫరా ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగుతోందని పేర్కొన్నారు.

# ట్రాక్టర్ ప్రమాదం

## -ఇద్దరి మహిళలకు తీవ్రగాయాలు

వీణ వంక,ప్రభాత వార్త:

వీణ వంక మండలం నర్సింగాపూర్ గ్రామములో శుక్రవారం రాత్రి శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా ఆంజనేయ స్వామి ఆలయం ఆవరణలో సీతారాముల కల్యాణం జరుగుతుండగా దాని కి సమీపములో అదే గ్రామానికి చెందిన పత్తి దేవేందర్ రెడ్డి ఉంది.ఆ ట్రాక్టర్ వేడుక జరుగుతుండగా అకస్మాత్తుగా భక్తుల పై దూసుక రావడముతో అదే గ్రామానికి చెందిన కర్ణ కంటి మనమ్మ (70), కొర్ని రజిత (50)లు తీవ్రంగా గాయపడ్డారు..ఆ వెంటనే వారిని చికిత్స నిమిత్తం హనమ కొండ లోని ఆస్పత్రికి తరలించి నట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థుల ద్వారా సమాచారమందుకొన్న స్థానిక ఎస్సై ఆవుల తిరుపతి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కాగా కర్ణకంటి మనమ్మ పరిస్థితి విషమయంగా ఉందని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు.

# నిజాయితీ చాటుకున్న పంచాయతీ కార్మికుడు

## -బంగారు కమ్మలు అప్పగింత

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



బంగారు కమ్మలు అప్పగించి నిజాయితీ చాటుకున్న పంచాయతీ కార్మికుడు. శనివారం పెద్దపల్లి మండలం భోజన్నపేట గ్రామంలో శుక్రవారం శ్రీరామనవమి వేడుకల్లో పొన్నం రాజవ్వకు సంబంధించిన సుమారు 30,000 (ముప్పై వేలు) విలువైన బంగారు చెవి కమ్మలు పోగొట్టుకుంది. ఆ చెవి కమ్మలు గ్రామపం చాయతీ సిబ్బంది కల్వల ఎనోష్ కు దొరికాయి. అనంతరం ఆయన వాటిని తిరిగి బాధితురాలు రాజవ్వకు అందజేసి తన నిజాయితీని చాటుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇతరుల సొమ్ముపై ఆశపడకుండా తిరిగి అప్పగించిన ఎనోష్ అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొని ఎనోష్ ను ప్రత్యేకంగా అభినందించారు.




# ఎల్లమ్మ ఆలయంలో చోరీ నగదు

## విలువైన వస్తువుల ఆపహరణ



పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలం రాంపల్లిమారేడుగొండ గ్రామ శివారులోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో చోరీ జరిగింది. పెద్దపల్లి రూరల్ ఎస్.ఐ మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు ఆలయం గేటు తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించారని పేర్కొన్నారు. అమ్మవారి నగలు, హుండీలో ఉన్న నగదు, కొంత విలువైన వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. దొంగతనానికి సంబంధించిన దృశ్యాలు దేవాలయంలోని సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయని వెల్లడించారు. సంబంధిత సీసీ ఫుటేజ్ వీడియోలను విడుదల చేశామని, దేవాలయంలో చోరీ చేసిన నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు, నిందితుడిని త్వరలోనే పట్టుకుంటామని స్పష్టం చేశారు.

# రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణంలో పద్మశాలి వీధి వద్ద ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తరలి స్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. శనివారం పోలీసులు తనిఖీలు చేస్తుండగా ఆటోలో తరలిస్తున్న గంట సమ్మయ్యను పట్టుకున్నారు. అతని వద్ద నుండి పది ప్లాస్టిక్ బ్యాగులలో సుమారు 4.60 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న బియ్యం విలువ సుమారు రూ.21,080 రూపాయలు ఉంటుంది. కాగా ఇట్టి పిడిఎస్ బియ్యంను బేగంపేటకు చెందిన తూర్పాటి రాజుకు అమ్ముతానని గంట సమ్మయ్య పోలీసులకు తెలిపాడు. వెంటనే ఇట్టి విషయాన్ని సివిల్ సప్లై అధికారులకు తెలియజేయగా వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గంట సమ్మయ్య, తూర్పాటి రాజులపై కేసు నమోదు చేశారని మంథని ఎస్ఐ దేగల రమేష్ తెలిపారు.

# గంజాయి మొక్కలను సాగు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

## - వేములవాడ డీఎస్పీ ఏ.శ్రీనివాసులు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ పట్టణంలోని అగ్రహారం గ్రామ శివారులో గంజాయి మొక్కలను సాగు చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు వేములవాడ డీఎస్పీ ఏ.శ్రీనివాసులు తెలిపారు. వేములవాడ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరెస్ట్ వివరాలను వెల్లడించారు. వేములవాడ పట్టణంలోని అగ్రహారం గ్రామ శివారులో గంజాయి మొక్కలను సాగు చేస్తున్నారనే పక్కా సమాచారంతో ఎస్ఐ శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని, పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. అనంతరం నిందితుడు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అచ్చే లాల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. గంజాయి మొక్కలను సాగు చేయడం, గంజాయిని రవాణా చేయడం, విక్రయించడం, వినియోగించడం లాంటివి చేస్తే చట్టపరంగా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే స్థానిక పోలీసులకు లేదా 100కు సమాచారం అందజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సిఐ వీరప్రసాద్, ఎస్ఐ శ్రీనివాస్ ఉన్నారు.



# పదవ పరీక్షలు పగడ్బందిగా నిర్వహించాలి

**పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన**

**జిల్లా కలెక్టర్. బి. సత్యప్రసాద్.**



మేడిపల్లి, ప్రభాతవార్త : పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. మండలంలోని జడ్ పి హెచ్ స్ పరీక్ష కేంద్రాన్ని పరిశించారు. పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్‌టికెట్ల పరిశీలన ప్రక్రియలను కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షి ంచారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై దృష్టి పెట్టాలని సూచించారు. పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, శౌచాలయాల నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అనంతరం వల్లంపెల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలపై వివరాలు తెలుసుకున్నారు. అంగన్‌వాడీలో పిల్లలకు అందిస్తున్న భోజన నాణ్యత, పోషకాహారం, ఆరోగ్య పరిస్థితులపై విచారించారు. నిర్మాణ దశలో ఉన్న అంగన్‌వాడీ భవన పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, డీఈఓ కె. రాము, తహసీల్దార్ మునిందర్, ఎంపీడీఓతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త

## అంజన్న గురుస్వామి ముఖేష్ కు ఘన సన్మానం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన 26 వ సారి హనుమాన్ మాల ధరించిన గురుస్వామి జంగం ముఖేష్ ను శనివారం ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన కొండా శ్రీను స్వామి హనుమాన్ దీక్ష పరులకు శనివారం భిక్ష ఏర్పాటు చేశారు. అనంతరం స్వాముల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. హనుమాన్ దీక్ష పరులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఇంటి పన్ను కట్టకుంటే కరెంట్ కట్ చేసిన అధికారులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త : పట్టణంలోని అయోధ్య నగర్ కు చెందిన ఓ వ్యక్తి గత రెండు సంవత్సరాల నుంచి ఇంటి పన్ను చెల్లించకపోవడంతో మునిసిపల్ అధికారులు శనివారం కరెంటు కట్ చేశారు. మొండి బకాయిల వసూళ్లలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని, అందుకే కరెంటు కనెక్షన్లు తొలగిస్తున్నామని, అధికారులు చెబుతుండగా ఇంటి పన్ను కోసం కరెంటు కట్ చేయడం సరికాదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## జగిత్యాలలో ప్రశాంతంగా పదో తరగతి గణితం పరీక్ష

**99.91 శాతం హాజరు నమోదు**

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల,జిల్లాలో శనివారం జరిగిన పదో తరగతి గణితం పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్షల నిర్వహణలో భాగంగా నాల్గవ రోజున రెగ్యులర్ ,సప్లమెంటరీ విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 68 రెగ్యులర్ పరీక్షా కేంద్రాలలో మొత్తం 12,694 మంది విద్యార్థులకు గాను 12,683 మంది పరీక్ష రాశారు. కేవలం 11 మంది విద్యార్థులు మాత్రమే గైర్హాజరయ్యారు. దీంతో రెగ్యులర్ విద్యార్థుల హాజరు శాతం 99.91 శాతంగా నమోదైంది. అలాగే, ఒక సప్లమెంటరీ పరీక్షా కేంద్రంలో 24 మందికి గాను 17 మంది విద్యార్థులు 70.83 శాతం హాజరైనట్లు అధికారులు వెల్లడించారు. పరీక్షల నిర్వహణ తీరును జిల్లా ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఒక పరీక్షా కేంద్రాన్ని,అదనపు కలెక్టర్ రెండు కేంద్రాలను సందర్శించగా, రాష్ట్ర స్థాయి పరిశీలకులు 7 కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి 8 కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 39 కేంద్రాలను సందర్శించి పరీక్షా ప్రక్రియను పర్యవేక్షి ంచారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు అత్యంత పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించబడ్డాయని విద్యాశాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

## ఎర్త్ అవర్ పాటించాలి

**జనరల్ మేనేజర్ లలిత్ కుమార్**

గోదావరిఖని ,ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఉద్యోగులందరూ గంటసేపు ఎర్త్ అవర్ పాటించాలని జనరల్ మేనేజర్ డి. లలిత కుమార్ పిలుపునిచ్చారు. శనివారం రాత్రి 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. భూమి కోసం ఒక గంట సమయం " అనే భావంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఈ సంవత్సరం తన 20వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది అనవసరమైన విద్యుత్ దీపాలను ఆర్పివేసి భూమి సంరక్షణకు తమ వంతు సహకారం అందించాల్సిందిగా ఆయన కోరారు. ప్రతి సంవత్సరం మార్చి నెల చివరి శనివారం నాడు నిర్వహించే ఈ కార్యక్రమంలో దాదాపు 190కిపైగా దేశాల్లో ప్రజలు, సంస్థలు, గృహాలు, వ్యాపార సంస్థలు ఒక గంట పాటు లైట్లను ఆర్పివేసి పర్యావరణ పరిరక్షణపై తమ కట్టుబాటును తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా లలిత కుమార్ మాట్లాడుతూ ఆ గంట సమయంలో పుస్తకాలు, బట్టలు వంటి అవసరమైన వస్తువులను పరస్పరం ఇచ్చిపుచ్చుకోవడం, ప్రకృతిలో నడవడం వంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. అవసరమైతే ఎలక్ట్రానిక్ పరికరాలను పక్కనపెట్టి ప్రకృతిని ఆస్వాదించాలని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## గడి బురుజుల రక్షణకు కోరుట్ల అ ఖిలపక్షాలు ప్రజలకు పిలుపు

కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంలోని సి. ప్రభాకర్ స్మారక గ్రంథాలయ భవనంలో శనివారం అఖిలపక్ష సమావేశం జరిగింది. పట్టణంలో ఉన్న పురాతన గడి పరివాహక భూముల పరిరక్షణపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. కొన్ని వర్గాలు మున్సిపల్ ద్వారా అనుమతులు పొందినట్లు సమాచారం ఉండటంతో, ప్రజల పక్షాన అఖిలపక్ష కమిటీ ఈ అంశాన్ని చర్చించారు. కోరుట్లలోని గడి బురుజు గ్రామకంఠ స్థలంగా ఉన్న సుమారు 3 ఎకరాలు 21 గుంటల భూమి అక్రమ కబ్జాకు గురవుతున్నదని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ భూమిని రక్షి ంచడం కోరుట్ల ప్రజల బాధ్యత అని స్పష్టం చేశారు. తదుపరి కార్యాచరణలో భాగంగా, మార్చి 30 సోమవారం గడి బురుజుల వద్ద అ ఖిలపక్షాల ఆధ్వర్యంలో భారీ స్థాయిలో జన సమీకరణ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా భూముల పరిరక్షణ కోసం ఉద్యమాన్ని మరింత బలపరచాలని, అవసరమైతే చట్టబద్ధంగా కోర్టులో కేసులు వేయాలని కూడా నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి కోరుట్ల పట్టణ ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు, మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అఖిలపక్ష నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, సిపిఎం పట్టణ కార్యదర్శి కె. శంకర్, న్యూ డెమోక్రసీ నేత చింత భూమేశ్వర్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు, ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్, సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి. ముజాహిద్, ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు ఎం.డి. రఫీ, ధర్మ సమాజ్ పార్టీ నాయకుడు బొబ్బిలి కిషోర్, తెలుగుదేశం పార్టీ కోరుట్ల నియోజకవర్గం నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ బాబు, సీనియర్ నాయకుడు పోతని సత్యం, మాస్తిన్ సంఘ సభ్యుడు గుత్తుల గంగ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వామి వారికి ఎదురుకోళ్లు

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో శనివారం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం నుండి పురవీధుల గుండా స్వామివారి ఎదురుకోళ్ల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు తొగరు శ్రీనివాస్,మాజీ సర్పంచ్ గొట్టముక్కల రవీందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రజని,పెద్దపల్లి సత్యసాగర్,ఉప సర్పంచ్ జే కే యాదవ్,భాస్కర్ రెడ్డి, వార్డు సభ్యుడు స్వామి,పెద్దపల్లి రాజేందర్,ఉపాధ్యాయులు సత్తయ్య, రవి,మద్దెల నరేష్, కృష్ణమాచార్యులు, శ్రీనివాసచార్యులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బెల్లంపల్లి అభివృద్ధికి భారీ ఊతం

రూ. 5 కోట్లు మంజూరు.

ఆరు కీలక పనులకు పరిపాలనా అనుమతులు.

కలెక్టర్ కుమార్ దీపక్ ఉత్తర్వులు జారీ

**మంచిర్యాల్ జిల్లా ప్రతినిధి, మార్చి 28, ప్రభాతవార్త:**



బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలో పలు మండలాల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులకు ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ లభించింది. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా రూ. 5 కోట్లను మంజూరు చేయగా, ఈ నిధుల వినియోగానికి సంబంధించి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ప్రతిపాదనలు, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆమోదంతో మొత్తం ఆరు ప్రధాన అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు లభించాయి. విద్యా, ఆరోగ్య రంగాలకు ప్రాధాన్యం మంజూరైన నిధుల్లో ముఖ్యంగా విద్యా, ఆరోగ్య రంగాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. కాసిపేట మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ నివాస పాఠశాల, కళాశాల వసతి గృహ భవన నిర్మాణానికి రూ. 2 కోట్లు,బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీజీ విభాగం కోసం నూతన భవన నిర్మాణానికి రూ. 2 కోట్లు,పాత బెల్లంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి రూ. 60 లక్షలు,వేమనపల్లి మండలం చామనపల్లి ప్రాథమిక పాఠశాలకు అదనపు గదుల నిర్మాణానికి రూ. 25 లక్షలు,కాసిపేట మండలం గాత్రోపల్లి ఆరోగ్య ఉపకేంద్రం విస్తరణకు రూ. 10 లక్షలు,నెన్నెల మండలం కోనంపేట పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి రూ. 5 లక్షలు. ఈ పనులన్నీ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షణలో చేపట్టనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

### మున్సిపల్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య.మున్సిపల్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ కార్యాలయ సమావేశం మందిరంలో మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, చైర్ పర్సన్ దొంత అంజలి, వైస్ చైర్ పర్సన్ రాజేశ్వరి లతో కలిసి బడ్జెట్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. మున్సిపల్ అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

# అప్పు తెర్చమంటే తల పగలగొట్టి నగదు లాక్కున్న రౌడీషీటర్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

అప్పుగా ఇచ్చిన డబ్బులు అడిగినందుకు ఓ యువకుడిపై దాడి చేసి,నగదు లాక్కున్న రౌడీషీటర్ దీక్షిత్‌ను జగిత్యాల పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు.జగిత్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ పి. కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం,గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామానికి చెందిన లక్కాకుల మనోజ్ 23, జగిత్యాల విద్యానగర్‌కు చెందిన రౌడీషీటర్ దీక్షిత్‌కు కొంతకాలం క్రితం 80,000 రూపాయలను అప్పుగా ఇచ్చాడు. 2026 మార్చ్ 17వ తేదీ సాయంత్రం సమయంలో డబ్బులు తిరిగి ఇస్తానని నమ్మబలికిన దీక్షిత్,మనోజ్‌ను గొల్లపల్లి రోడ్డులోని ఖిటైంపాస్ టీ పాయింట్‌ఖి వద్దకు రమ్మని పిలిచాడు.మనోజ్ అక్కడికి చేరుకోగానే, దీక్షిత్ తన మిత్రులైన కుసుంబ నిఖిల్, రాయికల్ నరేష్‌లతో కలిసి మనోజ్‌పై దాడికి దిగాడు.కూల్ డ్రింక్ సీసాతో మనోజ్ తలపై కొట్టి గాయపరచడమే కాకుండా,అతని వద్ద ఉన్న 2,000 నగదును బలవంతంగా లాక్కున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ సుప్రియ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ క్రమంలో మార్చి 28 శనివారం నాడు జగిత్యాల పట్టణంలోని గీత విద్యాలయం గ్రౌండ్ సమీపంలో ప్రధాన నిందితుడు దీక్షిత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.పంచుల సమక్షంలో విచారించగా అతను నేరాన్ని అంగీకరించాడు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ వెల్లడించారు.

# పన్నులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలి

మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

**ప్యెద్దపల్లి, ప్రభాతవార్త:**



పన్నులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలి అని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య కోరారు. శనివారం పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తో కలిసి ఆయన పన్నుల వసూలుపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. మల్లయ్య మాట్లాడుతూ 2025 26 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున మార్చి 31 లోపు పట్టణ ప్రజలు తమ ఇంటి పన్నులు, నల్లా బిల్లులు మరియు దుకాణ యజమానులు ట్రేడ్ లైసెన్సు ఫీజులు చెల్లించాలని సూచించారు. సకాలంలో పన్నులు చెల్లిస్తేనే వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పన, పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. ఈ సందర్భంగా ట్రెండ్స్ యజమాని సోమిశెట్టి శ్రీనివాస్ తన ఇంటి పన్నుకు సంబంధించిన 66,674 రూ పాయల చెక్కును కమిషనర్ ఆకుల వెంకటేష్ కు అందజేశారు. నిర్ణీత గడువులోగా పన్నులు చెల్లించి పెనాల్టీల నుండి తప్పించుకోవాలని ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, వార్డు ఆఫీసర్లు కుమార్, సుదీర్, బిల్ కలెక్టర్ శ్రీనివాస్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భధారణ సమయంలో ముందస్తు జాగ్రత్తలతోనే సురక్షిత ప్రసవం

మెడికవర్ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీనయ




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** గర్భ ధారణ సమయంలో ముందస్తు జాగ్రత్తలతోనే సురక్షిత ప్రసవం సాధ్యమవుతుందని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీనయన తెలిపారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రిటికల్ కేర్ నిపుణురాలు డాక్టర్ పల్లవితో కలిసి ఆమె మాట్లాడారు. శ్రీనయన మాట్లాడుతూ గర్భధారణ కాలంలో తల్లి లేదా శిశువుకు ఆరోగ్య సమస్యలు తలెత్తే స్థితిని హైరిస్క్ ప్రెగ్నెన్సీగా పరిగణిస్తారని, ఇందులో నిరక్ష ్యల్లి ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు. డయాబెటిస్, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, లివర్, కిడ్నీ సమస్యలు ఉన్నవారు గర్భధారణ సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. థైరాయిడ్, గర్భసంచి బలహీనత, గతంలో ఎక్కువ శస్త్రచికిత్సలు చేయించుకున్న మహిళలు ప్రత్యేక వైద్య పర్యవేక్షణలో ఉండాలని స్పష్టం చేశారు. మాయ (ప్లాసెంటా) ముందే వేరుపడటం, అధిక రక్తస్రావం వంటి క్లిష్ట పరిస్థితుల్లో ఐసీయూలో ఉంచి క్రిటికల్ కేర్ నిపుణుల పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. సరైన సమయంలో వైద్యులను సంప్రదించడం ద్వారా మాతా శిశు మరణాలను నివారించవచ్చని ఈ సందర్భంగా వారు వివరించారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్ కోట కర్నాకర్, బొంగోని హరీష్, సంజీవ్ పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా పదవ తరగతి గణితం పరీక్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ప్రశాంతంగా పదవ తరగతి గణితం పరీక్ష జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద తెలిపారు. శనివారం జిల్లాలో జరిగిన పదో తరగతి పరీక్షల సరళిపై ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. శారద మాట్లాడుతూ గణితం పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 7495 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 7486 మంది హాజరయ్యారని వివరించారు. కేవలం 9 మంది విద్యార్థులు మాత్రమే గైర్హాజరు అయ్యారని, మొత్తం 99.9 శాతం హాజరు నమోదైందని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, పరీక్షలు అత్యంత పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగాయని స్పష్టం చేశారు. విద్యార్థులు నిబంధనలకు అనుగుణంగా పరీక్షలకు హాజరయ్యేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు.

## ఘనంగా జాయ్ అండ్ జాయిస్ చర్చ్ పునః ప్రతిష్ఠ



**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని విఠల్ నగర్‌లోని జాయ్ అండ్ జాయిస్ చర్చ్‌లో మందిర పునః ప్రతిష్ఠ ప్రారంభోత్సవం గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఉదయం నుంచే విశ్వాసులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు."కడవరి మందిరము యొక్క మహిమ మునుపటి మందిరము మహిమను మించును" అనే ఆధ్యాత్మిక సందేశంతో ప్రత్యేక ప్రార్థనలు, స్తుతి గానాలు, ఆరాధనలు నిర్వహించారు. పరిశుద్ధాత్మ సాన్నిధ్యం మధ్య సాగిన కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది.ప్రధాన ప్రసంగీకుడిగా పంజాబ్‌కు చెందిన రెవ. సురేష్ దాస్ హాజరై దేవుని వాక్యాన్ని బోధించారు. ఆయన సందేశం విశ్వాసులను ఆకట్టుకుని ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించింది.ఈ కార్యక్రమాన్ని రెవ. డా. ప్రకాష్ – ప్రియదర్శిని దంపతులు , సంఘస్తులు సమన్వయంతో నిర్వహించారు. పదాంతరం వివాహ వేడుక కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన ప్రేమ విందులో పాల్గొన్న విశ్వాసులు స్నేహభావంతో కలసి భోజనం చేశారు.ఈ వేడుక గోదావరిఖనిలో ఆధ్యాత్మికంగా విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది.

## ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి అని ఏఐఎఫ్టీయూ, రైతు కూలీ సంఘం, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు టీ.రత్నకుమార్, వెల్తురు సదానందం, గుమ్మడి కొమురయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఆశ వర్కర్ల సమస్యలపై వారు ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. ఛలో ధర్నా చౌక్ కార్యక్రమానికి వెళ్తున్న ఆశ వర్కర్లను రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా నిర్బంధించడం దారుణమని పేర్కొన్నారు. ప్రజారోగ్యం కోసం సైనికుల్లా పనిచేసే వారిని వెట్టి జీతగాళ్లుగా చూడటం సరికాదని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. అరకొర వేతనాలతో ఆశ వర్కర్ల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని, ప్రభుత్వం తక్షణమే బకాయి వేతనాలు చెల్లించి, వేతన పెంపుపై జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆశ వర్కర్లను గుండ్లపల్లి స్టేజ్ వద్ద నిర్బంధించి వేధించడం విచారకరమని, వారికి భోజన సౌకర్యాలు కల్పించి వెంటనే విడుదల చేయాలని కోరారు. ఆశ వర్కర్ల పోరాటాలకు తమ సంఘాల సంపూర్ణ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి విద్యాజ్యోతి నూతన స్కూల్ ఆరంభం

మినరల్ ఆర్‌వో వాటర్ ప్యూరిఫయర్ బహుకరణ

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**

శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల ఆధ్వర్యంలో శనివారం జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శ్రీ సత్యసాయి విద్యాజ్యోతి కార్యక్రమాన్ని నూతనంగా ఆరంభించారు. ఇందులో భాగంగా పాఠశాలలో ఉన్నటువంటి 63 మంది విద్యార్థులకు బాలవికాస్ క్లాసులను ఆరంభించడం జరుగుతుంది. మరియు విద్యాజ్యోతి ప్రణాళికలలో ఉన్నటువంటి కార్యక్రమాలన్నిటినీ కూడా అమలుపరచటం జరుగుతుంది. మొదటగా శనివారం రోజున పిల్లలకు, పాఠశాలకు ఉపయోగపడే విధంగా మినరల్ ఆరో వాటర్ ప్యూరిఫైయర్ ని బహుకరించడం జరిగింది. అలాగే పిల్లలచే మాతృపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది పిల్లలకు స్టేషనరీ, బుక్స్ అలాగే స్వామివారి ప్రసాదాన్ని అందించడం జరిగింది. సత్యసాయి సేవా సమితి కన్వీనర్ బట్టు రాజేందర్ మాట్లాడుతూ బాలవికాస్ గురించి పిల్లలకు అవగాహన కల్పిస్తూ, విద్య యొక్క ఆవశ్యకతను తెలిపి, పిల్లలు తల్లిదండ్రులను మరియు పెద్దలను గౌరవించడం గురించి, భారతదేశ భక్తిని ఎలా చాటకోవాలో, భారతీయ సంస్కృతి సంప్రదాయాలు, పండుగల విశిష్టత, మానవతా విలువలు, సత్య దర్మ శాంతి ప్రేమలు ఎలా అనుసరించాలో ఇవన్నీ ఈయొక్క విద్యజ్యోతి కార్యక్రమం కింద పిల్లలకు నేర్పించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీ ఏం.గంగాధర్, ప్రధానోపాధ్యాయులు మహిపాల్ రెడ్డి, శ్రీలత మరియు సర్పంచ్ నోముల రమ్య శేఖర్ రెడ్డి, సత్యసాయి సంస్థ తరఫున సర్పంచ్, ఏంఇఓ, ప్రధానోపాధ్యాయులకు జ్ఞాపికను ఇచ్చి, శాలువాతో సత్కరించడం జరిగింది. పిల్లలందరికీ స్వామివారి ప్రసాదాన్ని పంచారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరఫున కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ, ఎర్ర సత్యయ్య, గూడూరు మురళీధర్ రావు, వంగల లక్ష్మీనారాయణ, బాలవికాస్ గురువులు శ్రీలత, అర్చన, ప్రీతి, రజిత, సుజాత పాల్గొనడం జరిగింది. అలాగే స్థానిక గ్రామ సర్పంచ్ నోముల రమ్య శేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ బాలు గౌడ్ మరియు మండల విద్యాధికారి ఏంఇఓ శ్రీ ఏం.గంగాధర్, అలాగే స్కూలు ప్రధానోపాధ్యాయులు గడ్డం మహిపాల్ రెడ్డి, బట్టు శ్రీలత , ఉపాధ్యాయులు, మరియు అశోక్ రావు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.






# ఫిట్‌నెస్ ఫీజుల పెంపు

## ఆందోళనలో లారీ యజమానులు






**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో,ప్రభాత వార్త.** వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికేట్ ఫీజులను భారీగా పెంచడంపై ములుగు జిల్లా లారీ యజమానులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న ఫీజులతో పోలిస్తే కొత్తగా విధించిన రుసుములు లారీ యజమానులకు ఆర్థికంగా మరింత భారం అయ్యేలా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం 15 సంవత్సరాలు పూర్తయిన వాహనాలకు ఫిట్‌నెస్ రీన్యువల్ ఫీజును ఒక్కసారిగా ..1,000 నుంచి ..30,000 వరకు పెంచడం అన్యాయమని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే డీజిల్ ధరలు, టోల్ గేట్లు, ఇన్సూరెన్స్ ఖర్చులు పెరగడంతో లారీ యజమానులు కిస్తీలు చెల్లించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ల ఆధారంగా ఈ పెంపు అమలులోకి వచ్చినప్పటికీ, దీనివల్ల చిన్న, మధ్య తరగతి ట్రాన్స్‌పోర్ట్ యజమానులు తీవ్రంగా ప్రభావితమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించి, ఫిట్‌నెస్ ఫీజులను తగ్గించాలని జిల్లా రవాణా శాఖ అధికారిని కోరారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా లారీ యజమానులు ఆందోళనకు దిగే అవకాశముందని హెచ్చరించారు. ఈ క్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారికి ఫిట్నెస్ చార్జీల పెంపుదలపై లారీ యజమాలు పడుతున్న ఆర్థిక ఇబ్బందులపై వినతి పత్రం అందజేశారు.

# రైస్ మిల్లర్స్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి

- రైస్ మిల్లర్స్ ములుగు జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ విజ్ఞప్తి.
- కలెక్టర్ సమక్షంలో రైస్ మిల్లర్ల సమస్యలపై చర్చ.
- సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్.
- ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి చేతుల మీదుగా "పరాభవ నామ" సంవత్సర నూతన డైరీ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా రైస్అ సోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమం అనంతరం బాదం ప్రవీణ్ కలెక్టర్‌ను కలిసి రైస్ మిల్లర్స్ ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. ముఖ్యంగా మిల్లింగ్, ధాన్యం కొనుగోలు, చెల్లింపుల ఆలస్యం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కారం చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలపై స్పందించిన కలెక్టర్ సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని సానుకూలంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు రూ.18 వేల వేతనం ఇవ్వాలి

## భూక్య జంపన్న,బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు






**ములుగు ప్రభాత వార్త,** పోలీసుల దాడిని ఖండించిన జంపన్న. శాంతియుత నిరసనపై తోపులాట ఆరోపణ. గాయపడిన ఆశా వర్కర్లపై ఆవేదన. హామీలు వెంటనే అమలు చేయాలంటూ భూక్య జంపన్న డిమాండ్. ములుగు ప్రభాత వార్త, ఆశా వర్కర్లపై పోలీసుల తోపులాట ఘటనను బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య జంపన్న తీవ్రంగా ఖండించారు. ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద జరిగిన ఈ ఘటనలో మహిళలపై దాడి చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల కనీస వేతనం వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఆశా వర్కర్లపై పోలీసులు అధికంగా ప్రవర్తించడం తగదని అన్నారు. ఈ ఘటనలో పలువురు ఆశా వర్కర్లు గాయపడడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని జంపన్న హెచ్చరించారు.

# వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే అందించాలి

**.తుమ్మల వెంకటరెడ్డి తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి**

**ఏప్రిల్2న తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా**



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** 2025 ఏప్రిల్ 7న కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న రైతాంగానికి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం గుండు రామస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటరెడ్డి హాజరై మాట్లాడారు. గత రబీ సీజన్లో 2025 ఏప్రిల్ 7న పడిన వడగండ్ల వానకు మండలంలో వేలాది ఎకరాల పంట దెబ్బతిన్నది అంతకు ముందు మండలంలో పడిన వడగండ్ల వానకు కర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వందలాది ఎకరాలు దెబ్బతిన్నవి జిల్లాలో ఏప్రిల్ మే నెలలో దాదాపు 5 వేల ఎకరాల దాకా వడగండ్ల వానకు పంట నష్టం యాభై నుంచి 80 శాతం వరకు జరిగింది రైతు సంఘం ఆందోళన ఫలితంగా అధికారులు సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేసినారు. ప్రభుత్వం కూడా పంట నష్టపోయిన రైతుల్ని ఆదుకుంటామని ఎకరాకు పదివేలు ఇస్తామని ప్రకటించి ములుగు జిల్లాకు ఐదు కోట్ల 72 లక్షలు విడుదల చేసినట్టు అధికారులు ప్రకటించి సంవత్సరం గా వస్తున్న రైతుల ఖాతాలలో జమ చేయలేదు. ఇప్పటికే రైతు సంఘం ఆధ్వర్యంలో అనేక దఫాలుగా ఆందోళ న కార్యక్రమాలు చేపట్టడం జరిగింది ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదు రైతులు ఆరుగాలం కష్టపడి ఎకరాకు 30 వేల రూపాయల ఖర్చు పెట్టి పెట్టిన పెట్టుబడులు రాకుండా నష్టపోయి ఉంటే ప్రభుత్వం ఈ నిధులు పక్కదారి పట్టించి రైతులను మోసం చేస్తున్నది ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం ఐదు కోట్ల 72 లక్షలు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మెట్‌పల్లి వార్త

# లోక్ అదాలత్ లతోనే సత్వర న్యాయం

## సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావు



**మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:** లోక్ అదాలత్ లతోనే కక్షిదారులకు సత్వర న్యాయం లభిస్తోందని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం మెట్ పల్లి మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కక్షిదారుల ప్రయోజనాల కోసమే లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. కక్షిదారులు పరస్పరం రాజీ పడటం ద్వారా, డబ్బుతో పాటూ, సమయం కూడా ఆదా అవుతుందని అన్నారు. మొండి బకాయిల పట్ల బ్యాంకులు అందిస్తున్న వన్ టైమ్ సెటిల్ మెంట్ ని బకాయిదారులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దయ్యా రాజారాం, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. ప్రణయ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్, ఎస్సైలు కిరణ్ కుమార్, నవీన్ కుమార్, అనిల్ కుమార్, లోక్ అదాలత్ మెంబర్లు వడ్డేపల్లి శ్రీనివాసన్, జేడీ సుధాకర్, మీడియాషన్ కో ఆర్డినేటర్లు ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, తునికి వేణు గోపాల్, బార్ అసోసియేషన్ సభ్యులు మరియు వివిధ బ్యాంకుల మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెట్ పల్లిలో మెగా ఆరోగ్య శిబిరం

## ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ లింబాద్రి





**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్ పల్లి పట్టణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం నాలుగవ వార్డ్ లో మెగా ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఇట్టి శిబిరానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి హాజరయ్యారు. అనంతరం మండల వైద్యాధికారితో కలిసి శిబిరాన్ని చైర్మన్ లింబాద్రి ప్రారంభించారు. ఈ శిబిరంలో పట్టణ ప్రజలకు జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, గైనకాలజీ, ప్రసూతి, పిల్లల వైద్యం, కంటి వైద్యం, దంత వైద్యం విభాగాలకు చెందిన వైద్యులు వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ఎల్లాల అంజిత్ రెడ్డి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, నాలుగవ వార్డు కౌన్సిలర్ పందిరి రమేష్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతోంది

**సిరిసిల్ల జిల్లాలో సగటున 50 రోజులు కూడా పనులు కల్పించలేకపోయారు. .బడ్జెట్లో ఈ పథకానికి రూ.95,692 కోట్లను కేటాయించాం..ప్రతి ఒక్కరికీ 125 రోజులు పని కల్పించండి.**

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.ఏటా 125 రోజులపాటు పని కల్పించాలనే లక్ష్యంతో కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం వీబీజీ రామ్ జీ పథకాన్ని తీసుకొచ్చినా,తెలంగాణలో ఆశించిన విధంగా పని దినాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సిరిసిల్ల జిల్లాలో 92 వేల జాబ్ కార్డులుంటే సగటున 50 రోజులలోపు మాత్రమే పని కల్పిస్తున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరికి ఏటా 125 రోజుల పని కల్పించేలా ఈ పథకాన్ని అమలు చేయాలని అధికారులను కోరారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం సిరిసిల్ల లోని తంగళ్లపల్లి లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తంగళ్లపల్లి మండలం అంకిరెడ్డి పల్లె గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.25 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అంతకుముందు ఛత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు.దేశవ్యాప్తంగా శ్రీరామనవమి ఉత్సవాలను ధార్మిక చింతనతో నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది.ఏ గ్రామం వెళ్లినా,ఏ ఆలయం వెళ్లినా సీతారామచంద్రస్వామి కళ్యాణ వేడుకలతో కళకళలాడాయి.

తంగళ్లపల్లి మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో రూ.25 లక్షల నిధులతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉంది.జాతీయ ఉపాధి హామీ పథకం కింద గత ఏడాది నా పార్లమెంట్ నియోజకవర్గంలో 32 కోట్ల 13 లక్షల రూపాయలు ఖర్చు చేసి రోడ్లను నిర్మించినం.మొత్తంగా చూస్తే ఇప్పటి వరకు దాదాపు 700 కోట్ల రూపాయల నిధులను మన పార్లమెంట్ పరిధిలో ఖర్చు చేసినం.ఈసారి ( 202627) కేంద్ర బడ్జెట్‌లో జాతీయ ఉపాధి హామీ పథకం స్థానంలో తీసుకొచ్చిన జుతీ బి ళితిలీ బి పథకానికి 95 వేల 692 కోట్లను కేటాయించినం. గ్రామీణాభివృద్ధి శాఖ బడ్జెట్ లో ఈ ఒక్క పథకానికే 40 శాతం నిధులు కేటాయించినం. మన తెలంగాణ విషయానికొస్తే... ఈ పథకం కింద 3 వేల కోట్లకుపైగా నిధులు వచ్చే అవకాశముంది. రాష్ట్రంలో సుమారు 32 లక్షల జాబ్ కార్డ్ హోల్డర్లు ఈ పథకం కింద లబ్ది పొందుతున్నారు. ఏటా 125 రోజులపాటు పని కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని తీసుకొచ్చినం. కానీ తెలంగాణలో ఆశించిన విధంగా పని దినాలు కల్పించడంలో విఫలమవుతున్నారు. ముఖ్యంగా సిరిసిల్ల జిల్లాలో ఆశించిన స్థాయిలో పనిదినాలు కల్పించలేకపోతున్నారు. ఈ జిల్లాలో 92 వేల జాబ్ కార్డులుంటే సగటున 50 రోజులలోపు మాత్రమే పని కల్పిస్తున్నారు. 6 వేలలోపు కుటుంబాలకు మాత్రమే వంద రోజుల పని దినాలు కల్పించారు. ప్రతి ఒక్కరికి ఏటా 125 రోజుల పని కల్పించేలా ఈ పథకాన్ని అమలు చేయాలని అధికారులను కోరుతున్నా... ఈ పథకానికి అయ్యే వ్యయంలో 60 శాతం నిధులను కేంద్రం ఎప్పటికప్పుడు రిలీజ్ చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను సైతం జాప్యం లేకుండా 40 శాతం నిధులను విడుదల చేయాలని కోరుతున్నా.పంచాయతీలకు, మున్సిపాలిటీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నయాపైసా ఇయ్యడం లేదు. కానీ నిత్యం కేంద్రంపై దుమ్మెత్తి పోయడం అలవాటైంది.మోదీ ప్రభుత్వం ఎరువుల కొరత లేకుండా కావాల్సినన్ని ఎరువులను సరఫరా చేస్తున్నా... వాటిని అందుబాటులో ఉంచడంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ పెట్టడం లేదు. ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా సీఎం రేవంత్ రెడ్డి లాగుల తొండలు విడుస్తా అంటూ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. 6 గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజలను దారి మళ్లిస్తున్నారు.కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీ పెట్టడాన్ని హర్షిస్తున్నాం. ఇది ప్రజాస్వామ్య దేశం. ఎవరైనా పార్టీ పెట్టొచ్చు. ప్రజా సమస్యలపై పోరాడిన పార్టీలకే మనుగడ ఉంటుంది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డి వేణి గోపి,స్థానిక సర్పంచ్ రాగుల రాజిరెడ్డి,నాయకులు వికాస్ రావు, శ్రీధర్ రావు,బిజెపి మండల నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారావుపల్లెలో వీది దీపాల వితరణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని కిష్టారావుపల్లె పరిధిలోని ముస్కోనిపల్లెకు కూస ప్రదీప్ వీధి దీపాలు మరియు టైమర్ సోమవారం విరాళంగా అందజేశారు.తండ్రిగారైన కీర్తి శేషులు కూస నరసయ్య జ్ఞాపకార్థం అందజేసినట్లు ప్రదీప్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ జక్కుల మల్లవ్వ,ఉప సర్పంచ్ కడుదుల రాజయ్య,ముస్కు మల్లయ్య,కడుదుల కిషన్,బంగారు ఆంజనేయులు,చెంచు భూమయ్య,గూడ ఆంజనేయులు,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఖిఏక్ భారత్ శ్రేష్ఠ భారత్‌ఖి కార్యక్రమం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలోభాగంగా ప్రిన్సిపాల్ గంగాధర్ మాట్లాడుతూ దేశంలోని అన్ని భాషలకు సమ ప్రాధాన్యత కల్పించడంలో భాగంగానే ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.ఒక ప్రాంత ప్రజలు మరో భాష నేర్చుకోవడం పట్ల ఆసక్తి కలిగి ఉండాలన్నారు.అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు అందరిని అలరించారు.ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు అంజి రెడ్డి,సరిత మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో శ్రీరామ పట్టాభిషేకం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ మామిడి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పురోహితుడు రాజు శర్మ వేదమంత్రాల నడుమ శ్రీరామ పట్టాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు.పట్టాభిషేక కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.శ్రీ సీతారాముల కళ్యాణానికి సహకరించిన దాతలను సర్పంచ్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ కమిటీ సభ్యులు,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## పంట మార్పిడి పై రైతులు దృష్టి కేంద్రీకరించాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

పంట కొనుగోలు కోసం ప్రభుత్వము, ఇతరులపై ఆధారపడి ఉండకుండా రైతులు పంట మార్పిడి పై దృష్టి కేంద్రీకరించాలని నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు పిలుపునిచ్చారు. శనివారము గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో కార్యదర్శి రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మహాసభలో నాస్కాప్ చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి పంటపై రైతులు ఆధారపడకుండా పంట మార్పిడి పై ఆలోచనలు చేయాలని కోరారు. పంట మార్పిడితో రెండు విధాలైన లాభాలు చేకూరుతుందన్నారు. భూసారం పెరగడంతోపాటు, నీటి వినియోగము తగ్గుతుందని తెలిపారు. సహకార సంఘాలను నేడు రూ. 33 కోట్ల లావాదేవీలతో అగ్రస్థానంలో నిలిపామన్నారు. సహకార సంఘాలలో రైస్ మిల్లుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం దేశంలోని 5 బ్యాంకులను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుంటే అందులో గంభీరావుపేట సహకార సంఘం ఉండడం గర్వంగా ఉందన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సహకార సంఘాల ఆధ్వర్యంలో 75 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణాలు నిర్మించి, 25 ఏళ్ల పాటు లీజ్ అగ్రిమెంట్ తీసుకున్నట్టు వెల్లడించారు. దీని మూలంగా సంఘాలకు అదనపు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. సహకార సంఘాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రత్యేక అధికారి భానోత్ రాములకు ఈ సందర్భంగా వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, మాజీ సహకార సంఘ ఉపాధ్యక్షులు రామాంజనేయ గౌడ్, సిబ్బంది నాగరాజ్, మహేందర్, దేవేందర్, అనిల్, వినీల్ లతోపాటు మాజీ డైరెక్టర్లు, పంచాయతీ వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త



## మాజీ ఉప సర్పంచ్ ఆర్థిక సాయం అందజేత

తంగళ్ళపల్లిప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మకాలనీ గ్రామానికి చెందిన బైరి లక్షి ్మ అనారోగ్యంతో మృతి చెందగా మాజీ ఉపసర్పంచ్ అల్వాల సాయిరాం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 2000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా బైరి లక్షి ్మ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మాజీ ఉప సర్పంచ్ సాయి వెంట ఉపసర్పంచ్ కొండా శ్రీకాంత్,అంబదాస్,శివ తదితరులు ఉన్నారు.

## సీసీరోడ్డు పనులకు శంకు స్థాపన చేసిన బండిసంజయ్

ముస్తాబాద్ ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్లజిల్లా పర్యటనలో భాగంగా ముస్తాబాద్ మండలానికి విచ్చేసిన కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండిసంజయ్ శనివారం పలుఅభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.మండల కేంద్రములో 13లక్షల వ్యయంతో సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు.ముస్తాబాద్ ఇందిరమ్మ కాలనీలో 7.50లక్షలవ్యయంతో మురికికాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేసారు.అనంతరం ముస్తాబాద్ సర్పంచ్ ఇంటి వద్ద హనుమాన్ స్వాములకు ఏర్పాటుచేసిన బిక్షలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి,మండల అధ్యక్షులు సౌల్లక్రాంతి,మల్ల రపు సంతోష్ రెడ్డి,చిటీనేని శ్రీనివాసరావు,అంజగౌడ్, గ్రామఉపసర్పంచ్ తల్లావిజయ్ రెడ్డి,వార్డు సభ్యులు శీలం వెంకటేష్,పద్మ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారీ రాణి,మాజీ ఎంపీటీసీ పద్మ,పంచాయతీ రాజ్ ఏఈ ఇనయ్ తుల్ల, ఎదునూరి గోపి,మెంగని మహేందర్,శ్రీను,వేణు,బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మడేలేశ్వర- సీతాలమ్మ కల్యాణ మహోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో శ్రీ మడేలేశ్వర స్వామి సీతాలమ్మ కల్యాణ మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. రజక సంఘం ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం జరిపించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారికి కట్న కానుకలు సమర్పించారు. ఘనంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవం అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రజక సంఘం సభ్యులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# బడ్జెట్‌లో సంక్షేమం సున్నా.. సీఎం ఢిల్లీ పర్యటనలకే పరిమితం

## -ఎమ్మెల్సీ ఎల్. రమణ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, అసెంబ్లీ సమావేశాల్లోనూ, బడ్జెట్‌లోనూ ప్రజలకు ఒరిగిందేమీ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణ విమర్శించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తన నివాసంలోశనివారం ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసిందని, ముఖ్యమంత్రి నిత్యం ఢిల్లీ పర్యటనలకే పరిమితమవుతున్నారని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ సర్కారు రైతు వ్యతిరేకిగా పనిచేస్తోందని మండిపడ్డారు.ఆరు పంటలకు ఇవ్వాల్సిన రైతుబంధును కేవలం మూడు పంటలకే పరిమితం చేశారని,కామారెడ్డి డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.గవర్నర్ ప్రసంగంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రస్తావన లేకపోవడం శోచనీయమన్నారు.గత తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి కోసం 43 వేల కోట్లు వెచ్చించిందని గుర్తు చేశారు. ప్రతి హామీ అమలయ్యే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని,ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం



కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అనంతరం పార్టీ మార్పులపై స్పందిస్తూ సమయానుకూలంగా,ఎక్కడైతే గౌరవం లభిస్తుందో అక్కడ ఉండటం సహజమని రమణ వ్యాఖ్యానించారు.కేసీఆర్‌కి 50 ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని,వారి సలహాలతోనే ముందుకు సాగుతామని తెలిపారు. అనుభవం ఉండి,ప్రజల కోసం పనిచేసే వారిని బీఆర్ఎస్ ఎప్పుడూ ఆహ్వానిస్తుందని,పార్టీలో హైకమాండ్ నిర్ణయమే సుప్రీం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు పట్టణ మండల కార్యదర్శులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సీఎం సహాయ నిధి

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామానికి చెందిన బోనగిరి రాధా గత కొంతకాలంగా లివర్ వ్యాధితో బాధపడు తున్నారు.చికిత్స నిమిత్తం భారీగా ఖర్చవుతుం డటంతో,ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.బాధితురాలి పరిస్థితిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్,ప్రభుత్వంతో మాట్లాడి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 2 లక్షల విలువైన ఎల్.ఓ.సి మంజూరు చేయించారు.ఈ పత్రాన్ని జగిత్యాలలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం రోజున రాధా కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే తన బాధ్యతని పేర్కొన్నారు.తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యేకి రాధా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోనగిరి నారాయణ,నాయకులు ఏలూరి శ్రీనివాస్, బడుగు లక్ష్మీ ్మ రాజం తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్విజ్ పోటీల్లో కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థి ప్రతిభ

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థి జాతీయస్థాయి స్కాలర్షిప్ క్విజ్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు,జిల్లాకు గర్వకారణంగా నిలిచాడు.పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎదుల రిత్విక్, ప్రఖ్యాత "ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్" నిర్వహించిన "గురుశాల" క్విజ్ పోటీల్లో పాల్గొని విజేతగా నిలిచాడు.ఈ పోటీల్లో ప్రదర్శించిన ప్రతిభకు గాను రిత్విక్ తెలంగాణ రాష్ట్రం నుండి 25,000 స్కాలర్షిప్ ను పొందడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థిని ప్రిన్సిపాల్ సరితా దేవి,వైస్ ప్రిన్సిపాల్ కె. నాగేష్,ఉపాధ్యాయ బృందం ఘనంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇలాంటి జాతీయ స్థాయి వేదికలపై సత్తా చాటడం అభినందనీయమని,ఇతర విద్యార్థులు కూడా రిత్విక్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొని రిత్విక్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా శ్రీ సీతారాముల స్వామి వార్ల శోభ యాత్ర

## -రామాజీపేటలో మంగళ హారతిలతో స్వాగతం పలికిన మహిళలు

**రాయికల్ ప్రభాతవార్త:**

రాయికల్ మండలం లోని రామాజీపేట గ్రామంలో హనుమాన్ దీక్షలు చేపట్టిన హనుమాన్ దీక్ష స్వాములు పెద్దఎత్తున శ్రీ సీతారామస్వామి, ఆంజనేయులు స్వామి ఉత్సవ మూర్తులను పల్లకిలో ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామ పురవీధుల్లో పెద్ద ఎత్తున జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ గ్రామంలో శోభ యాత్ర చేశారు ఈ శోభ యాత్ర లో ప్రతి వార్డులో మహిళలు మంగళహారతులు పూలమాలలు తో కొబ్బరికాయ లు కొట్టుకుంటూ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.స్వామి వారి శోభా యాత్రలో హనుమాన్ దీక్షలు చేపట్టిన స్వాములు కు పెద్ద ఎత్తున నీళ్ళు



పోసుకుంటు చాల మంది భక్తుల వారి వారి ఇంటి ముందరి కి రాగానే స్వాముల అందరికీ కాళ్లకు జలాభిషేకం చేశారు. ఈ శోభా యాత్రలో నలభై ఒక్కరోజు ఇరువై ఒక్క రోజు మరియు పద కొండు రోజుల దీక్షలు చేప ట్టిన స్వాములు పాల్గొ న్నారు. ఈ శోభా యాత్రలో జక్కుల గురు మల్లారెడ్డి, ఇద్దం తిరుపతి రెడ్డి, పల్లి కొండ రవి కిరణ్, భంటి,నవీన్,అనుమల్ల సత్యనారాయణ,మర్రి సురేష్, కుందురు రేవంత్, కటుకం సురేష్ రమేష్,రాజేందర్,నారాయణ, కమలాకర్,జగన్, ప్రవీణ్ నాగరాజు.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎల్. రమణకు ఆహ్వాన పత్రిక అందజేత

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల పట్టణంలోని జంబి గద్దె ఏరియాలో వేంచేసి ఉన్న శ్రీ జంబి హనుమాన్ స్వామి పునః ప్రాణప్రతిష్ఠ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతు న్నాయి. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, శ్రీ జంబి హనుమాన్ సేవా సమితి సభ్యులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రాణప్రతిష్ఠ మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను ఎమ్మెల్సీకి అందజేసి,వేడుకకు హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుఅయిల్నేని వెంకటేశ్వర్ రావు, 7వ వార్డు కౌన్సిలర్‌కోరుకంటి రాము, ఏఎంసీ మాజీ డైరెక్టర్‌దయ్యాల మల్లారెడ్డి,గంగిపెల్లి శేఖర్,సేవా సమితి సభ్యులు ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముంబై జాతీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**



పద్మశ్రీ మందకృష్ణ మాదిగఆధ్వర్యంలో ముంబై ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జాతీయ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుంది ఈ యొక్క సమావేశం ఈ దేశంలో జరిగే పలు సమస్యలపై అంటరాని కులవ్యవక్షపై అట్టడుగు వర్గాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జాతీయ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం కొరకు ఈ యొక్క సమావేశానికి విజయవంతం చేయాలని నాయకులకు కార్యకర్తలకు ఏం ఎస్ పి దుమాల గంగారాం మాదిగ జిల్లా అధ్యక్షులు హాజరై మాట్లాడుతూ అన్ని విభాగాల జిల్లా కమిటీ అధ్యక్షులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి. సతీష్ మాదిగ ఏం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షుడు బోనగిరి కిషన్. మాదిగ ఎమ్మార్పీఎస్.జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె.అనిల్ మాదిగ ఎమ్మార్పీ జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు మాదిగ ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా ఇన్చార్జి కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల నియోజకవర్గం లోని వివిధ కారణాలతోని ఆసుపత్రిలో చికిత్స పొంది వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి కొరకు ఎమ్మెల్సీ గారికి అర్జీ చేసుకోగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ గారు సీఎం సహాయనిది నుండి 24 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 5 లక్షల 10వేల విలువ గల చెక్కులను ఈరోజు జగిత్యాల ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ కౌన్సిలర్లు, పట్టణ మరియు మండల అధ్యక్ష కార్యదర్శులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన సాయిబాబా మందిరంలో సాయి నామ సప్తాహం

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**

పట్టణంలో స్థానిక బైపాస్ రోడ్డు, కృష్ణానగర్ లోని, శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న సాయి నామ సప్తాహం, శనివారంతో 8వ రోజు ఘనంగా ముగింపు జరిగింది. ప్రముఖ జ్యోతిష్య వాస్తు పౌరాణిక పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక మంగళా శాసనతో, ప్రముఖ పౌరాణిక పండితులు సభాపతి తిగుళ్ల విషు శర్మ, కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకుడు గుండాయ శర్మ నీరజ్ శర్మ కార్యక్రమం జరిపారు. ఆలయ అధ్యక్షుడు బల్మూరి డాక్టర్ సతీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, మార కైలాసం, తవుటు రవి చంద్ర, కడలి రామకృష్ణారావు, సిరిపురం రాజలింగం, ర్నా కిషన్ రావు, మారుతీరావు, కోటగిరి అశోక్, సిరపురపు రాజలింగం, చిలక మారి గంగాధర్, కంచికషన్, టి రామచంద్రం, మాతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు






## ఆశ వర్కర్లను అడ్డుకున్న పోలీసులు..

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అసెంబ్లీ



ముట్టడికి వెళ్తున్న నేపథ్యంలో శనివారం అసెంబ్లీ ముట్టడికి బస్సులలో వెళ్తున్న ఆశా వర్కర్లను రేణికుంట టోల్ ప్లాజా వద్ద పోలీసులు అడ్డుకున్నరు. రోడ్ పై నిలబడి ఆందోళన చెప్పట్టగా, ఆశా వర్కర్లను అదుపులోకి తీసుకొని కరీంనగర్ పిటిసి సెంటర్ కి తరలించారు. శాంతియుతంగా నిరసన తెలుపడానికి వెళ్తున్న మమ్మల్ని అడ్డుకోవడం ఏంటంటూ పోలీసులను ప్రశ్నించారు..

## అల్ఫోర్స్‌లో ముగిసిన ఎన్సీసీ ఆపదమిత్ర శిక్షణ శిబిరం

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి,ఎన్సీసీ 9వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కర్నల్ ఏ.కే. జయంత, ఇతర అధికారులతో కలిసి, కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో నిర్వహించిన యువ ఆపదమిత్ర శిక్షణ శిబిరం ముగింపు



కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సమగ్రత, దేశభక్తి ప్రతి పౌరునికి అత్యంత ముఖ్యమైన విలువలని అన్నారు. అవే దేశ ప్రగతికి పునాదులని పేర్కొన్నారు. దేశ రక్షణలో ఎన్సీసీ పాత్ర విశిష్టమైనదని, ఎన్సీసీ విధి విధానాలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా, ఆకర్షణీయంగా ఉంటాయని తెలిపారు. విద్యార్థుల్లో దేశభక్తి, కర్తవ్యబోధ, బాధ్యతా భావం పెంపొందించడంలో ఎన్సీసీ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఎన్సీసీ అధికారులు నిర్వహించిన విన్యాసాలు కేడెట్లలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీసీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కర్నల్ వి. కృష్ణ, ఆఫిషియేటింగ్ సుబేదార్ మేజర్ జె. సూర్య ప్రసాద్ , ఏఎన్ఓలు, జీసీఐలు, పీఐ సిబ్బంది, ఎన్సీసీ కేడెట్లు పాల్గొన్నారు.

## గణిత ఒలింపియాడ్ లో పారమిత విద్యార్థులకు ర్యాంకులు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రామానుజన్ గణిత ఒలింపియాడ్ లో పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ ను కనబరిచి రాష్ట్రస్థాయిలో అవార్డులను కైవసం చేసుకున్నట్లు స్కూల్ యాజమాన్యం ఒక ప్రకటనలో శనివారం పేర్కొన్నారు. ఈ పోటీలో 10వ తరగతికి చెందిన విద్యార్థి పి. ప్రణవ్ చంద్ర రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించగా, 9వ తరగతికి చెందిన విద్యార్థి కష్యప్ చెన్న రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో అవార్డులను గెలుపొందిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన,అనూకర్ రావు, రశ్మిత, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, హన్మంత రావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ , సమన్వయకర్తలు నాగరాజు, రాము, గైడ్ టీచర్ పవన్ సింగతి, గణిత ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.



## హెల్పింగ్ హాండ్స్ సేవలకు. .తెలంగాణ సేవా రత్న జాతీయ పురస్కారం..

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరది లోని గట్టుదుద్దెనపల్లి గ్రామా హెల్పింగ్ హాండ్స్ జిడిపి ..సామాజిక సేవలకు, వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ వసుంధర విజ్ఞాన వికాస మండలి ఆధ్వర్యంలో తెలంగాణ సేవ రత్న జాతీయ పురస్కారం అందజేశారు. ఈనెల 26న హైదరాబాదులో ని రవీంద్ర భారతి లో గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్పింగ్ హాండ్స్ కు పురస్కారం అందించారు.



గ్రామంలోని యువత కష్టపడి చదివి మంచి ఉద్యోగాలను సాధించి తన స్వగ్రామానికి పేద ప్రజలకు తమ వంతుగా సేవలందించాలని లక్ష యంతో ఉద్యోగ యువత అందరూ కలిసి హెల్పింగ్ హాండ్స్ జిడిపి ఏర్పాటు చేసుకుని ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్నారని వారి సేవలను గుర్తించి సేవారత్న జాతీయ పురస్కారం అందించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో యువత మరింత సేవ చేపట్టి పేద ప్రజలకు అండగా నిలవాలి అన్నారు. అవార్డు పొందిన యువతను పలువురు అభినందిస్తున్నారు.

## సుందరగిరి పశు వారసంత వేలం 7,73,000

### ఒక్కో కొనుగోలు రుసుము 150 రూపాయలు వసూలు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ పంచాయతీ పశువుల వారసంత వేలం పాట 7,73,000 రూపాయలు పలికింది. శనివారం రోజున జరిగిన ఈ వేలం పాటలో 50, 000 డిపాజిట్ చేసిన ఆరుగురు మాత్రమే పోటీలో నిలిచారు. ఐలేని కిషన్ రెడ్డి అను వ్యక్తి 7,73,000 పలికి వారసంత కైవసం చేసుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి గొల్లైన సంపత్ తెలిపారు. డిపాజిట్ చేసిన 50,000 రూపాయల్లో 2000 రూపాయలు తగ్గించి 48,000 రూపాయల చొప్పున వేలం పాట దక్కని వారికి తిరిగి ఇచ్చినట్లు కార్యదర్శి తెలిపారు. ఈ విషయం లో వేలం పాటలో పాల్గొన్నవారు, వేలం పాట దక్కని వారి రెండు వేల రూపాయలు



తగ్గించడం సబబు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. మినిమం డిపాజిట్ 50,000 నిబంధన పై స్థానికులు చాలా మంది భిన్నభిప్రాయాలు వ్యక్తం చేశారు. కొత్తగా వేలం పాట చెజిక్కించుకున్న వాళ్ళు అంగడి కొనసాగింపులో భాగంగా ప్రతి కొనుగోలు ఒక్కంటి పై 150 రూపాయలు వసూలు చేసుకోవచ్చని, గత సంవత్సరం మాత్రం ఇట్టి ఒక్కో కొనుగోలు పై 100రూపాయలు ధర గా ఉండేది అని స్థానికులు అంటున్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, సర్పంచ్ జంగ శిరీష, ఉపసర్పంచ్ మేడబోయిన రాజు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి కూరగాయల మార్కెట్ వేలం

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి గ్రామపంచాయతీ ఆవరణంలో 202627 సంవత్సరమునకు గాను శనివారం రోజున నిర్వహించిన కూరగాయల వారసంత అనగా ప్రతి సోమవారం కూరగాయల మార్కెట్ నిర్వహణ కోసం నిర్వహించిన వేలం పాటలో చిగురుమామిడి గ్రామంలోని సందవేణి వెంకటయ్య అను వ్యక్తి 1,21,000 రూపాయలకు మార్కెట్ వేలము పాట పాడి దక్కించుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి కాల్వ రమేష్ తెలిపారు. ఇట్టి వేలం పాట కార్యక్రమం లో సర్పంచ్ ఆకవరం భవాని, ఉప సర్పంచ్ కాశబోయిన విజయలక్ష్మి ్ర, గ్రామవార్డు సభ్యులు శివాంజనేయులు, అనిల్, హరీష్, అనిల్ కుమార్, అంజమ్మ, సమ్మయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డ్ వద్దు - ప్రాణ త్యాగానికైనా సిద్ధం

### -- పోలాడి రామారావు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణ శివారులోని సిర్సపల్లి గ్రామ సరిహద్దు ప్రాంతంలో ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా జనావాసాల మధ్య నెలకొల్పే డంపింగ్ యార్డ్ ను వెంటనే రద్దు చేయాలని రైతు ప్రజాసంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. శనివారం డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని నిరసన తెలుపుతున్న మహిళలకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గుట్టు చప్పుడు కాకుండా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలనే పాలకుల వైఖరి పై గత వారం రోజులుగా ప్రజలు నిరసనలు తెలుపుతున్న ప్రభుత్వం స్పందించక పోవడం దారుణమని అన్నారు. ఈ ప్రాజెక్టు వలన వాతావరణంలో



ఎన్నటికీ నశించని విష పదార్థాలు వెలువడి పాడి పంటల దిగుబడి తగ్గి అన్నదాతలకు తీవ్ర నష్టం జరుగుతుందని, ప్రజలకు, పశువులకు క్యాన్సర్ సోకుతుందని అన్నారు. డంపింగ్ యార్డ్ వల్ల హుజురాబాద్ ప్రాంతమే కాకుండా సమీప 4 జిల్లాల వరకు దీని ప్రభావం ఉంటుందని తెలిపారు. అధికారులు, పాలకులు మభ్యపెట్టే ప్రయత్నాలు మానుకొని ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా చేపట్టే ఇట్టి డంపింగ్ యార్డు పనులను తక్షణమే నిలిపివేసి జనావాసాలకు దూరంగా తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు మిత్ర ప్రజా సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి స్వామి రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందుపట్ల నరసింహా రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎడవెల్లి కొండాల్ రెడ్డి, దండ వెంకట రమణా రెడ్డి, సమ్మయ్య, శంకర్, చైతన్య రెడ్డి, తులసీ లక్ష్మణ మూర్తి పాల్గొన్నారు

## విద్యార్థుల సన్మార్గానికి..తల్లిండ్రుల కృషి అవసరం....ఎస్సై

వీణవంక, ప్రభాత వార్త:

విద్యార్థులు సన్మార్గంలో ప్రయాణించేందుకు తల్లిదండ్రుల కృషి ఎంతో అవసరమని స్థానిక ఎస్సై ఆవుల తిరుపతి అన్నారు. శనివారం వీణ వంక మండలం చల్లూరు గ్రామంలో నీ ఆల్ఫ్రెడ్ నోబెల్ ఇంగ్లీష్ మీడియము స్కూల్ 23 వార్షికోత్సం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యానందించాలని అన్నారు. విద్యార్థులు నేడు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఒక వేళ అలవాటినట్లైతే జీవితాలు సర్వనాశనమవుతాయన్నారు. ఇదిలా ఉండగా సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు మంచి ప్రవర్తన తో పాటు సామాజిక అవగాహన కలిగించే విద్యానంచాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి, ఉప సర్పంచ్ ఫసియోద్దీన్, డైరెక్టర్ థామస్, ప్రిన్సిపాల్ లు మనోజ్ ,కృష్ణకుమార్ లతో టీచర్ లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అపరఅయోధ్యలో.. వైభవంగా రాములోరి పట్టాభిషేకం..

### హాజరైన పివి నర్సింహారావు కూతురు వాణిదేవి..
### 108 సువర్ణ పుష్పాలచే అలంకరణ.. ఘనంగా శేషవాహనసేవ..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

దక్షిణ భారతవనిలోనే అపరఅయోధ్యగా పేరుగాంచిన కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతరామచంద్రస్వామి ఆలయంలో, శ్రీరామనవమి బ్రాహ్మోత్సవాలలో భాగంగా రామయ్యకు శనివారం రామరాజ్య స్థాపన కోసం మహాపట్టాభిషేక కార్యక్రమం, బ్రాహ్మణులు వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య బంగారు కిరీటం తొడిగి ఆలయ ప్రధాన అర్చకులు శేషం వంశీధరచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతదేశ దివంగత ప్రధానమంత్రి, హుజురాబాద్ ముద్దుబిడ్డ పివి నర్సింహారావు కూతురు సురభి వాణిదేవి (ఎమ్మెల్సీ), తెలంగాణ రాష్ట్ర మాజీ స్పీకర్ సురికొండ మధుసూదనచారితో పాటు పలువురు ఉన్నతాధికారులు పట్టాభిషేక మహోత్సవానికి హాజరైయ్యారు. అశేశంగా తరలివచ్చిన పరిసర ప్రాంతాల భక్తులు కళ్యాణ మంటప ప్రాంగణంలో ఆసిన్నులు కాగా, ఆలయ పూజరులు ఉత్సవ మూర్తులకు 108 బంగారు పుష్పాలతో, సప్తవర్ణాల ప్రకృతి పుష్పాలతో దేదివ్యమానంగా అలంకరించారు. రెండు గంటల పాటు స్వామి వారికి పారాయణం, హోమం నిర్వహించారు. 108 సువర్ణ పుష్పాలు బహుకరించిన దాతలచే స్వర్ణపుష్పార్చాన చేయించారు. రాములోరి పట్టాభిషేక మహోత్సవానికి పరిసర గ్రామాల నుండి ప్రతియేట హాజరయ్యే భక్తులు ఈ యేడు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సాయంత్రం 6గంటలకు ఆలయ ప్రాంగణంలో బ్రాహ్మోత్సవాలలో భాగమైన ప్రభుత్వోత్సహాము నిర్వహించి, రాత్రి 8గంటల తర్వాత శేషవాహనంపై ఉత్సవమూర్తులను ప్రతిష్టించి, ఆలయ ప్రాంగణంలో సేవలు ప్రారంభించగా, అధిక సంఖ్యలో భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు. రాష్ట్ర మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ఆయన అనుచరులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏప్రిల్ 4వ తేది వరకు జరుగనున్న బ్రాహ్మాత్సోవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి, సిఐలు రామకృష్ణ, లక్ష్మినారయణలతో పాటు ఎస్సైలు భద్రత ఏర్పాట్లు పరిశీలించారు.

**తల్లితండ్రుల వివాహం జరిగినచోటే.. కూతురు రాములోరికి పట్టాభిషేక పూజలు..**

బహుభాష కోవిదుడు హుజురాబాద్ ముద్దు బిడ్డ, పాములపర్తి వెంకట నర్సింహారావు (పివి నర్సింహారావు) తల్లిదండ్రులు 1962 సంవత్సరంలో సాక్షాత్తు త్రేతాయుగంలో సీతరామచంద్రస్వామి అరణ్యావాసంలో భాగంగా ఇల్లందకుంట వటవృక్షసాయలో రాముడు నడియాడిన ఈ నేలపైన ఆనాడే దివంగత ప్రధాని పివి నర్సింహారావు వివాహం ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి ఆలయంలో జరగడం ఎంతో విశేషం. ఆనాటి నుండి ఆయన కుమారులు, కూతురు, మనమలు, మునిమనవలు ఆలయాన్ని దర్శించుకని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే పివి నర్సింహారావు కూతురు సురభి వాణిదేవి, సింగాపూర్ రాజేశ్వర్‌రావు కుమారుడు ఓడితల కిషన్‌రావు దంపతులు ఆలయానికి రాగా, ఆలయ అర్చకులు వారిచే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాలకవర్గ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించారు.



## ఈ నెల 30,31 తేదిలలో.. తిరుపతిలో.. వయోజనవిద్య.. రెండు రాష్ట్రాల విశ్రాంత ఉద్యోగుల సదస్సు..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వయోజనవిద్యశాఖ విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమావేశం ఈ నెల 30,31 తేదిలలో తిరుపతి పట్టణంలోని ఆలిపిరి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న విఎం బాంకెట్ హాల్, శివజ్యోతి నగర్‌లో రెండు రోజుల పాటు జరుగనున్నట్లు నిర్వాహకులు తెలంగాణ రాష్ట్ర బాధ్యులు తాటి వీరేశం శనివారం ప్రభాతవార్తకు తెలిపారు. నాటి ఉమ్మడి రాష్ట్రం నుండి నేటి ఉభయ తెలుగు రాష్ట్రాలలో సంపూర్ణ అక్షరాస్యత కోసం గత 50 సంవత్సరాలుగా జరుగుతున్న నిరంతర కృషిలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ అక్షరాస్యత సాదించే కృషిలో ఇంతకాలం పాలుపంచుకున్న విశ్రాంత ఉద్యోగులు కింది స్థాయి నుండి డైరెక్టర్ స్థాయి వరకు రెండు రాష్ట్రాల పరిధిలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న అనేక రకాల సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందించడంలో భాగంగా ఉద్యోగ విరమణ పొందినప్పటికి తమ వంతుగా యధావిధిగా కృషి చేస్తున్నట్లు రాష్ట్ర బాధ్యులు తాటి వీరేశం వెల్లడించారు. వయోజనవిద్య ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం 2023 యాదగిరిగుట్టలో, 2025 విశాఖపట్టణంలో నిర్వహించగా, 2026 తిరుపతి పట్టణంలో ఈ యేడు నిర్వహిస్తున్నట్లు విరేశం వెల్లడించారు. ఈ ఆత్మీయ కార్యక్రమానికి రెండు రాష్ట్రాల నుండి సుమారు 500మంది హాజరవుతారని వీరేశం వెల్లడించారు. విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఫౌండర్ చైర్మన్‌గా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న ప్రజాసంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసి, అర్హులైన వారందరికి అందే విధంగా తమవంతుగా కృషి చేస్తున్నామన్నారు. ఉభయ రాష్ట్రాలలో ప్రభుత్వాలు చేపడుతున్న ప్రతి సంక్షేమ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల ఆధ్వర్యంలో పాలు పంచుకుంటున్నామని వీరేశం వెల్లడించారు. తిరుపతి పట్టణంలో జరుగుతున్న మూడోవ రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిథిగా మాజీ ఆంద్రప్రదేశ్ వయోజన విద్య డైరెక్టర్ ఎస్ వి యూనివర్సిటీ కంటిన్యూయింగ్ ఎడ్యుకేషన్ ఎంసి రెడ్డాప్ప రెడ్డి హాజరవుతారని వీరేశం తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆదివారం రాత్రి కల్ల రెండు రాష్ట్రాల నుండి సభ్యులందరు సకాలంలో హాజరుకావాలని వీరేశం విజ్ఞప్తి చేసారు.




## డంపింగ్ యార్డ్ రద్దు కై మహిళల నిరసన

### -- తహశీల్ధార్ కు వినతి పత్రం అందజేత

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

శనివారం సిర్సపల్లి గ్రామంలోని సుమారు 500 మంది మహిళలు హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన దీక్షలో వారు పాల్గొన్నారు. వందలాది మంది పాల్గొన్న ఈ దీక్షలో పలువురు వక్తలు మాట్లాడుతూ ఈ ప్రభుత్వమైనా ప్రజలకు అవసరమైన, సంక్షేమానికి సంబంధించిన పనులనే చేపట్టాలని, అంతేకానీ ప్రజా ఆరోగ్యాన్ని దెబ్బతీసే పరిశ్రమలను నెలకొల్పడం ఏమిటి అని అన్నారు. డంపింగ్ యార్డ్ వల్ల తాము ఇబ్బందులు పడుతామని, మడికొండ, కరీంనగర్ ప్రజలు ఆందోళన చేస్తే అక్కడ నుండి తొలగించి హుజురాబాద్ లో ఏర్పాటు చేయడం ఏమిటని అన్నారు. అక్కడ ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, వారు వ్యతిరేకించారని, అది తెలిసి కూడా అధికారులు ప్రభుత్వం ఎందుకు హుజురాబాద్ ప్రాంతంలో భారీ ఎత్తున డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ముందుకు వస్తుందో చెప్పాలని వారు అన్నారు. రాజకీయాలకతీతంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను ప్రభుత్వం వెనక్కి తీసుకునేంతవరకు ప్రతి ఒక్క పార్టీ నాయకులు పోరాటం చేయాలని వారన్నారు. మీకు పార్టీలే ముఖ్యం అని, ప్రజల అవసరం లేదనుకున్నారని పలువురు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డంపింగ్ యార్డ్ ఏర్పాట్లు రద్దు చేయాలని అన్నారు. అనంతరం ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాసంఘాల నాయకులు వారికి మద్దతు తెలిపారు. నాగార్జున డైరీ యాజమాన్యం మహిళలకు మజ్జిగ ప్యాకెట్లను అందజేసింది. ఈ కార్యక్రమంలో డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కమిటీ నాయకులు, సిర్సపల్లి మహిళా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## వావిలాలలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరానికి విశేష స్పందన...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో శనివారం నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. తెలంగాణ ప్రభ్నుత్వ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యారోగ్య శాఖధికారి ఆదేశాల మేరకు శనివారం జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో మెగా స్పెషలిస్ట్స్ ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు.మెగా వైద్య శిబిరానికి ముఖ్య అథితిగా వావిలాల గ్రామ సర్పంచ్ కొండా అర్జున్ హాజరై, వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరాన్ని ఉద్దేశించి సర్పంచ్ కొండా అర్జున్, డాక్టర్ వరుణ, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, కరీంనగర్ నుండి వచ్చిన వైద్య బృందంతో ఆరు రకాల వైద్యుల సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఎముకలు,డెంటల్,నేత్ర, ప్రిడియాటిక్స్, గైనకాలజీ, జనరల్ మెడిసిన్ లకు సంబందించిన ఆరోగ్య సమస్యలు ఉన్న వారు వైద్యులకు చూపించుకొని, పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు తెలియజేశారు. ఆరోగ్య పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఎండ తీవ్రతలవల్ల ఉష్ణోగ్రతలు పెరిగి ప్రజలు వడ దెబ్బకు గురయే అవకాశం ఉన్నందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ వేసవి కాలంలో తెలుపు రంగు కాటన్ దుస్తులు ధరించాలని, తలకి టోపీ, రుమాలు ధరించాలని, రోజుకి మూడు నుండి ఐదు లీటర్లల మంచి నీరు త్రాగాలని, ఎండలేని సమయంలో వ్యవసాయ, ఉపాధి హామీ పనులు చేసుకోవాలని, డి హై డ్రెషన్ కాకుండా ఉండేందుకు ఓ ఆర్ యస్ ద్రావనాలను తీసుకోవాలని ప్రజలకు, గ్రామస్తులకు సూచించారు. ఈ మెగా వైద్య శిబిరంలో 155 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచ్నితగా మందులు అందజేశారు. 37 మందికి ల్యాబ్ పరీక్షలు చేసి, వారి రక్త నమూనాలను సేకరించి, పరీక్షల నిమిత్తం టిహబ్ కి పంపించారు.ఈ కార్యక్రమంలో వావిలాల గ్రామ సర్పంచ్ కొండా అర్జున్,వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వరుణ, హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సతీష్, హెల్త్ సూపర్ వైజర్లు అరుణ, సదానందం, స్పెషలిస్ట్ డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, ఫార్మసిస్టు రాజశ్రీధర్ రావు, నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్, ఏఎన్ఎం లు రమ, కవిత, హైమావతి, రజిత, సంధ్యారాణి, పంచాయతీ సెక్రటరీ రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## హుజురాబాద్ లో లోక్ అదాలత్‌లో 975 కేసుల పరిష్కారం

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ కోర్టు ఆవరణలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 975 కేసులు పరిష్కారమయ్యాయి. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మండల లీగల్ సర్వీసెస్ కమిటి చైర్మన్ పి.బి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ.... కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరగకుండా రాజీ మార్గం ద్వారా తమ వివాదాలను పరిష్కరించుకోవాలని అన్నారు. దీని ద్వారా సమయం, ధనం ఆదా అవుతాయని అన్నారు. ఈ అదాలత్‌లో 952 క్రిమినల్ కేసులు, 5 సివిల్ కేసులు, 15 బ్యాంక్ పిఎల్సీలు, 3 బిఎస్ఎన్ఎల్ పిఎల్సిలతో కలిపి మొత్తం 975 కేసులు పరిష్కారమయ్యాయి. వీటి ద్వారా రూ. 36,80,132 మొత్తానికి సంబంధించి సెటిల్‌మెంట్ జరిగినట్లు న్యాయమూర్తులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పద్మ సాయి శ్రీ, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి మీన ప్రణతి, స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ టి. ఈశ్వరయ్య, లోక్ అదాలత్ సభ్యులు బి. కుమారస్వామి, ఎ. వెంకటేశ్వర రావు, వై. అరుణ్ కుమార్, పోలీస్ బ్యాంక్ అధికారులు, బిఎస్ఎన్ఎల్ సిబ్బంది కక్షిదారులు పాల్గొన్నారు.



# చిన్న దూరమైనా సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి

## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**

చిన్న దూరమైనా సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. శనివారం గోదావరిఖని మున్సిపల్ చౌరస్తా వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అరైవ్ అలైవ్ ఫేజ్3 అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సీపీ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు, వాహనదారుల ప్రాణ రక్షణే లక్ష్యంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రమాదాల్లో 70 శాతం కేసుల్లో సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్లనే తీవ్ర గాయాలు లేదా ప్రాణనష్టం జరుగుతోందని వివరించారు. ఫోర్ వీలర్ వాహనాల్లో ఎయిర్ బ్యాగులు ఉన్నప్పటికీ, సీట్ బెల్ట్ ధరించకపోతే అవి సమర్థవంతంగా పని చేయవని స్పష్టం చేశారు. వాహనం కొనుగోలు చేసే సమయంలో ఎయిర్



బ్యాగులు, సీట్ బెల్ట్ రిమైండర్లు వంటి భద్రతా సౌకర్యాలు ఉన్న మోడళ్లను ఎంచుకోవాలని సూచించారు. ప్రతి ప్రయాణంలో సీట్ బెల్ట్ ధరిస్తే 90 శాతం ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, గోదావరిఖని టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు, ఎసఐలు రమేష్, అనూష, మనోహర్, ట్రాఫిక్ ఎసఐ హరీష్ శేఖర్, రామరాజు పాల్గొన్నారు.

# వెలుగు సంస్థ ఆధ్వర్యంలో జాఫర్ కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న మెకానిక్ కుటుంబానికి వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ చేయూతనందించింది. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ పరిధిలోని మల్లి కార్జున్ నగర్‌కు చెందిన టూ వీలర్ మెకానిక్ జాఫర్‌కు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సుమారు ఐదు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో జాఫర్ కాలు విరగడంతో ఆయన మంచానికే పరిమితమయ్యారు. గత 20 సంవత్సరాలుగా మెకానిక్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న ఆయనకు ప్రస్తుతం ఉపాధి లేకపోవడంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. వైద్య ఖర్చులు భరించే స్థోమత లేక తీవ్ర సంక్షోభంలో ఉన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్లు గడవేన సునీత, డా. సదానందం సహకారంతో బాధిత కుటుంబానికి అవసరమైన సరుకులు అందజేశారు. కార్యక్రమానికి సంస్థ వ్యవస్థాపకులు, చైర్మన్ డా. సురభి శ్రీధర్ హాజరై మాట్లాడారు. సమాజంలో ఎక్కడ సమస్య ఉంటే అక్కడికి వెళ్లి తమ వంతు సహాయం అందించడం సంస్థ లక్ష్యమని తెలిపారు. జాఫర్ చికిత్స కోసం దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకురాలు ఉరకొండ రజిత, జాఫర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మితిమీరిన వేగంతోనే రోడ్డు ప్రమాదాలు: సిఐ సుబ్బారెడ్డి

## మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని తల్లిదండ్రులకు సూచన

## పట్టణంలో 'అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం మితిమీరిన వేగమేనని సిఐ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సుల్తానాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద 'అరైవ్ అలైవ్' ఫేజ్03 కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో టూవీలర్, ఫోర్ వీలర్ వాహనదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. దూరప్రయాణాల సమయంలో అలసటతో డ్రైవింగ్ చేయకూడదని, నిద్ర సమస్య ఉంటే తప్పనిసరిగా రెండు నుంచి మూడు గంటలు విశ్రాంతి తీసుకుని ప్రయాణాన్ని కొనసాగించాలని సూచించారు. అలాగే వేగ పరిమితులను పాటించడం, సీటుబెల్ట్ ధరించడం, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వినియోగాన్ని పూర్తిగా



నివారించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదంలో ఒకరి మరణానికి కారణమైతే అది హత్యతో సమానమని సిఐ హెచ్చరించారు. ప్రమాదాల్లో గాయపడిన వారికి గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడిన వారికి ప్రభుత్వం 'రాహవీర్' పథకం ద్వారా రూ.25,000 నగదు ప్రోత్సాహకం అందజేస్తుందని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచిస్తూ, ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా వ్యవహరించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రకుమార్, పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలను బాధ్యతగా పాటించాలి

-ఎస్సై దీకొండ రమేష్

**ఓదెల, ప్రభాతవార్త:** రోడ్డు భద్రత మాసోఉత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనపై, పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి వాహనం దారులకు అవగాహన పెంపొందించడానికి పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో శనివారం ట్రాఫిక్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ కనగర్తి గ్రామంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను ఒక బాధ్యతగా పాటించాలని పిలుపునిచ్చారు అలాగే వాహనదారులకు పలు సూచనలు చేశారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని ఇది చట్టరీత్యా నేరమని హెచ్చరించారుమద్యం సేవించి



వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరించారు బైక్‌లపై ముగ్గురు ప్రయాణించడం ప్రమాదకరమని, అటువంటి చర్యలకు పాల్పడవద్దని కోరారు రోడ్డు ప్రమాదాల నివారణకు కేవలం పోలీసులు మాత్రమే కాకుండా, ప్రజలు కూడా సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు చొప్పరి రాజయ్య, నీర్ల శ్రీనివాస్, రెడ్డి రజినీ కాంత్, ఊడిగే సదయ్య, తాళ్లపల్లి శ్రీనివాస్, రామకృష్ణ వాహనం దారులు గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# 30న కుమ్మరికుంట వారసంతకు వేలం పాట

**జూలపల్లి, ప్రభాతవార్త:** కుమ్మరి కుంట గ్రామంలో నిర్వహించు కూరగాయల వారసంత కు 2026, 27 నుండి 31 3 2027 వరకు సంవత్సరం కొరకు వేలం వేయుటకు గాను 30 3 2026 రోజున ఉదయం 10:30 గంటలకు జూలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో వేలంపాట నిర్వహించబడునని, ఇట్టివేలానికి 30 3 2026 ఉదయం 10 గంటల లోపు గ్రామపంచాయతీ కార్యాలయం నందు డిపాజిట్ చెల్లించి, వేలంపాటలో పాల్గొనాలని, పంచాయతీ కార్యదర్శి సింగిరెడ్డి మోహన్ తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు గ్రామపంచాయతీకి ఎటువంటి పన్ను బకాయి ఉండవద్దని, వేలంలో నెగ్గిన పాటాదారు పాట మొత్తంలో 50 శాతం డబ్బులు వేలంపాటరోజే చెల్లించాలని ,లేనియెడల డిపాజిట్ ను రద్దు చేయబడును. వేలంపాట లో వేలం పాట దక్కించుకున్న వారే మాత్రమే వారసంత నిర్వహించుటకు, ఇతరులకు అప్పగించిన రద్దు చేయబడునని, వేలంలో నెగ్గిన అంగడిలో ఇచ్చిన ప్రాపర్టీ నకలు బుక్కులు గ్రామపంచాయతీలో అప్పగించాలని ,అంగడి స్థలంలో ఎలాంటి నిర్మాణం చేయరాదని తెలిపారు.

# పెద్దపల్లి వార్త

## పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులది కీలక పాత్ర

అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కే సత్యనారాయణ

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులది కీలక పాత్ర అని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కే సత్యనారాయణ తెలిపారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యా నికేతన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించే స్వచ్ఛ భారత్, వన మహోత్సవం అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రతను పాటించడం, చెట్లను నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వచ్ఛ భారత్ డైరెక్టర్ ఎస్.రాఘవులు, గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ పాల్గొని స్వచ్ఛ భారత్ ద్వారా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, హరిత హారం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**జూలపల్లి, ప్రభాతవార్త:**



జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో శనివారం 4వ వార్డులో ఎన్ఆర్ఈజీఎస్ 10 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ అమురాజీ మమతరాజ్ కుమార్, వార్డు సభ్యులు చిప్ప అరుణ్, పబ్బాల శంకరయ్య, జన్నారం పద్మభాస్కర్, శేరి నర్సింగం, నిట్టు అంజయ్య, టేక్కం అరుణ రమేష్, మ్నార లావణ్యనాగరాజు, నాయకులు పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, కొమ్మ రాజేశం పాల్గొన్నారు.

## గౌడ ప్రజాప్రతినిధులు, పాత్రికేయులకు ఆత్మీయ సన్మానం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లాలో గౌడ సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, పాత్రికేయులను సన్మానించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని ఈ నెల 29న నిర్వహించనున్నట్లు మోకు దెబ్బ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వేగోళం శంకర్ గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరగనున్న ఈ కార్యక్రమంలో 2025-26 స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులుగా విజయం సాధించిన గౌడ నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఘనంగా సన్మానించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో, సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, గౌడ సమాజం ఐక్యతను పెంపొందించడం, రాజకీయ బలం ప్రదర్శించడమే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా గౌడ సమాజానికి చెందిన సోదర సోదరీమణులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై గెలుపొందిన ప్రజాప్రతినిధులను అభినందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వేగోళం శంకర్ గౌడ్ కోరారు.

## కొండగట్టులో తప్పులతడకగా హనుమాన్ జయంతి ఫ్లెక్సీలు

మల్యాల/ ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆలయంలో ఏప్రిల్ 1 నుండి 3 వరకు జరిగే హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా కొండగట్టు దిగువ స్టేజీలో ఏర్పాటుచేసిన స్వాగత ఫ్లెక్సీలలో తప్పులు చోటుచేసుకున్నాయి, కొండగట్టు స్టేజి నుండి ఘాట్ రోడ్డు వెళ్ళే దారిలో ఏర్పాటుచేసిన రెండు ఫ్లెక్సీలలో హనుమాన్ పెద్ద జయంతి అని తప్పుగా ముద్రించారు, కాగా వీటిని చూసిన భక్తులు ఆశ్చర్యానికి లోనయ్యారు, కొండగట్టులో జరగబోయేది చిన్న జయంతా లేక పెద్ద జయంతా? అని సందేహపడ్డారు, కాగా వాటిని అమర్చిన రెండు గంటల్లోపే "పెద్ద" అని అక్షరాలు ఉన్న వాటిపై అవి కనిపించకుండా బ్లాక్ టేప్ అంటించిసరిదిద్దారు,,

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

### సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న

గంగాధర,ప్రభాత వార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కల నెరవేరుతోందని గంగాధర గ్రామ సర్పంచ్ పడాల భాగ్యలక్షి ్మ రాజన్న అన్నారు శనివారం గంగాధర గ్రామంలో ముద్రకోల రాజేశ్వరి హన్మండ్లు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశ కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందజేసారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..."దశాబ్దాలుగా గూడు లేక ఇబ్బందులు పడుతున్న పేదలకు ఈ పథకం ఒక వరం. అర్హులైన ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు ఉండాలన్నదే ప్రభుత్వ సంకల్పం. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సకాలంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి అని తెలిపారు.తమ సొంతింటి కల నిజం కావడమే కాకుండా, స్వయంగా సర్పంచ్ హాజరై బట్టలు పెట్టి గౌరవించడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు

## అభినవ భద్రాద్రిలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ పట్టాభిషేక మహోత్సవం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణ స్థానిక విద్యానగర్‌లోని అభినవ భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీరామ చంద్రస్వామి దేవస్థానంలో శ్రీరామ నవమి వేడుకలు అత్యంత వైభవంగా ముగిశాయి. శుక్రవారం స్వామివారి కళ్యాణ మహోత్సవం కన్నులపండువగా నిర్వహించగా, శనివారం ఆలయంలో!!శ్రీ సీతారామ పట్టాభిషేక మహోత్సవం!!భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ పట్టాభిషేక మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సతీమణి రాధిక, కరీంనగర్ ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సుప్రి యవిశిష్ట అతిథులుగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అర్చక బృందం వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా పట్టాభిషేక క్రతువును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ, పాలక మండలి సభ్యులు, అర్చక బృందంతో పాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తుల జైశ్రీరామ్ నినాదాలతో విద్యానగర్ పురవీధులు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

## రుణాలను సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి సహకరించాలి

### సకాలంలో చెల్లించకుంటే చట్టపరమైన చర్యలు

### సహకార సంఘం పి ఐ సి ఇన్చార్జి జమున రాణి

చొప్పదండి ప్రభాతవార్త:




చొప్పదండి పట్టణంలోని ప్రాథమిక సహకార వ్యవసాయ సంఘంలో రుణాలు తీసుకున్న వారందరూ సకాలంలో రుణాలను చెల్లించి సంఘ అభివృద్ధికి సహకరించాలని పి ఐ సి ఇన్చార్జి జమున రాని అన్నారు ఈ మేరకు సహకార సంఘం 75వ వార్షిక సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు రుణాలను చెల్లించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారుఈ సందర్భంగా 202425 సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ వార్షిక నివేదికను సభ్యులు సుదీర్ఘంగా చర్చించి, ఏకగ్రీవంగా ఆమోదించారు. సంఘం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన గత పాలక వర్గ సభ్యులను, వారు అందించిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ సమావేశంలో ఘనంగా సన్మానించారు. రిటైర్డ్ డిసిఒ గుర్రం ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ పంట రుణాలు వ్యక్తిగత రుణాలను రైతులు, సభ్యులు సకాలంలో తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, అప్పుడే సంఘం ఆర్థికంగా బలోపేతం అవుతుందని సూచించారు. వాయిదా మీరిన వ్యక్తిగత రుణాల వసూళ్ల కై సహకార చట్టం 1964 ప్రకారం వసూలు చేయాలని సూచించారు. మరే ఇతర వాణిజ్య బ్యాంకులకు లేని అధికారులు సహకార సంఘాలకు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. మాజీ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ, పాలక వర్గాలు సిబ్బంది మధ్య ఉన్న సమన్వయం వల్లే ఈ సంఘానికి పలుమార్లు ఖిఉత్తమ సంఘంఖి అవార్డులు వరించాయని తెలిపారు. తమ హయాంలో సాధించిన అభివృద్ధి పనులను వారు గుర్తు చేసుకున్నారు:ప్రతి గ్రామంలో ఎరువుల గోదాముల నిర్మాణం వడ్ల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు. సంఘానికి చెందిన 5.12 ఎకరాల స్థలంలో సోలార్ పవర్ ప్లాంట్ స్థాపన. రైతులకు అత్యాధునిక సాంకేతికతను అందించేలా డ్రోన్ స్ప్రే సౌకర్యం తక్కువ ధరకే మందులు అందించే జన ఔషధి కేంద్రం ఏర్పాటు. రైతులకు అవసరమైన స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు, ఎరువులు పురుగు మందులను సకాలంలో పంపిణీ చేయడం. హర్ష నియమన్నారుసంఘ కార్యదర్శి కళ్ళెం తిరుపతి రెడ్డి వార్షిక నివేదికను చదివి వినిపించగా, సభ్యులందరూ హర్షధ్వానాల మధ్య ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పాలక వర్గ సభ్యులు ముద్దం మహేష్ గౌడ్, గుర్రం ఆనంద రెడ్డి, బండారి కొమురయ్య, కొస్న తిరుపతి రెడ్డి, కళ్లెం లక్ష్మా రెడ్డి, గుర్రం సునంద, దుర్గం పద్మ, నాంపెల్లి మల్లయ్య, రేవెల్లి బాలయ్య, లంబు రాజిరెడ్డి, సత్తు నర్సయ్య, మంగళారపు మల్లా రెడ్డి పాల్గొన్నారు. అలాగే మాజీ అధ్యక్షులు గుంటి మల్లయ్య, క్యాతం పురుషోత్తం, మున్సిపల్ కౌన్సిలర్లు గుర్రం రాజేందర్ రెడ్డి, రాజన్నల రాజు, పిట్టల వెంకటేష్, ప్రజా ప్రతినిధులు ఇప్పనపెల్లి సాంబయ్య, ముద్దం తిరుపతి గౌడ్, పెరుమాండ్ల గంగయ్య ముద్దసాని రంగయ్య, చిల్ల శ్రీనివాస్ సంఘ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నుప్రారంభం చేసిన సర్పంచ్

చొప్పదండి ప్రభాక వార్త:

చొప్పదండి మండలంలోని మంగళపల్లి గ్రామంలో ఈ జి ఎస్ నుండి మంజూరైన 10 లక్షల రూపాయల సీసీ రోడు ను, గ్రామ సర్పంచ్ పెద్దెల్లి శారద సురేష్, ఉప సర్పంచ్ వెల్మ ఏవన్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు ప్రారంభించారు.. సిసి రోడును ఎనిమిదో వార్డ్ ఎస్సీ కాలనీలో,, కురుమ వాడలో నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెల్మ మల్లారెడ్డి,, మాజీ సర్పంచులు వెల్మ తిరుపతిరెడ్డి,, శ్రీనివాసరెడ్డి,, నాగిరెడ్డి,, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఒరగల శేఖర్,, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెల్మ బాలకృష్ణారెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు,, గ్రామ పెద్దలు,, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు..






## టెన్త్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలంలోని తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాల, మల్యాల జెడ్పి బాలుర పాఠశాల లో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శనివారం మల్యాల తహసిల్దార్ వసంత పరిశీలించారు, ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో సౌకర్యాలను పరిశీలించారు, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు ఏర్పాట్లను చేయాలని అక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులను ఆదేశించారు, అనంతరం "ప్రభాతవార్త"తో మాట్లాడుతూ, మండలంలో టెన్త్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తహసిల్దార్ తెలిపారు

## ఉచిత కంటి వైద్య శిబిరా న్ని ప్రారంభించిన పోలిస్ కమిషనర్ గౌస్ ఆలం

గంగాధర,ప్రభాత వార్త :



కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరివ్ అలీవ్ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గంగాధర మండలం మధుర నగర్ లో లయన్స్ క్లబ్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ప్రారంభించారు ఈ శిబిరం ఉదయం ప్రారంభమై ప్రాంతీయ వాహనం డ్రైవర్ ల నుండి విశేష స్పందన లభించింది ఆటో లారీ కారు డ్రైవర్లు పెద్ద సంఖ్యలో హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు ఈ సందర్భంగా డ్రైవర్లకు సమగ్ర కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి సూచనలు ఇచ్చారు రోడ్డు ప్రమాదంలో నివారణలో కంటిచూపు కీలకమని వైద్యులు పోలీసులు అవగాహన కల్పించారు పోలీస్ అధికారులు మాట్లాడుతూ డ్రైవర్లు తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ప్రయాణికుల భద్రతను కూడా కాపాడవచ్చు అని తెలిపారు ఈ శిబిరం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం అని పేర్కొన్నారు. కరీంనగర్ ఏసిపి విజయకుమార్, చొప్పదండి సిఐ ప్రదీప్ కుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, రజిని, ఎంపీడీవో. రాము, తాసిల్దార్ రజిత, ఎస్సైలు వంశీకృష్ణ, రాజు, నరేష్ రెడ్డి, గ్రామ సర్పంచులు, ప్రజలు పాల్గొన్నారు

## ఆర్నకొండ సింగిల్ విండో సర్వసభ్య సమావేశం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆర్నకొండ సింగల్ విండో సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు ఈ సమావేశంలో సింగిల్ విండో పిఐసి ఇన్చార్జి పెగడ స్వర్ణలత పాల్గొని మాట్లాడారు. రైతులు సకాలంలో రుణాలను చెల్లించి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు ఈ సందర్భంగా సింగల్ విండో ముఖ్య కార్యనిర్వహణ అధికారి చీకటి కుమారస్వామి వార్షిక నివేదికను చదివి వినిపించారు ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులతో పాటు సర్పంచులు నాయకులు పాల్గొన్నారు

# ఎల్లంపల్లి జలధారతో వేములవాడ రూరల్ పంటలకు పునర్జీవం

ఎమ్మెల్యే చొరవతో ఎల్లంపల్లి నీరు

– రైతుల పంటలకు భరోసా

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:

వేములవాడ రూరల్ మండలంలోని నూకలమర్రి గ్రామ పరిధిలో ఉన్న వంక సముద్రం చెరువులోకి ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీరు చేరడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు వాక్కులభరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతులు, ప్రజాప్రతినిధులు కలిసి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎండబారుతున్న పంట పొలాలకు సాగునీరు అందడంతో వ్యవసాయ పనులు మళ్లీ చురుకుదల సాధించాయి. పలు గ్రామాల చెరువులు, కుంటలు నిండుతుండటంతో భూగర్భ జలాల మట్టం పెరుగుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. నీటి లభ్యతతో వరి, మక్క, పప్పుధాన్యాల సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కృషి ఫలితంగానే సమయానికి నీటి విడుదల సాధ్యమైందని రైతులు పేర్కొన్నారు.



ఉన్నతాధికారులతో సమన్వయం చేస్తూ సాగునీటి సమస్యను పరిష్కరించడంలో ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ఈ నీటి సరఫరా వల్ల పంటలు ఎండిపోకుండా కాపాడబడటమే కాకుండా, వ్యవసాయ కార్యకలాపాలకు కొత్త ఊపు వచ్చిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలకుర్తి పరశురాం, సర్పంచులు లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచులు అనిల్, శంకరయ్య, లడ్డు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ అడ్డిక జైపాల్ రెడ్డి మరియు వివిధ గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## గోవిందరావుపేటలో ప్రభుత్వ స్థల వివాదం

గుడి నిర్మాణాన్ని అడ్డుకుంటున్న కొందరు వ్యక్తులు

న్యాయం చేయాలని అధికారులకు వినతి

ప్రభాతవార్త కోనరావుపేట:



కోనరావుపేట మండలం గోవిందరావుపేట తండాలో ప్రభుత్వ స్థల వినియోగంపై వివాదం నెలకొంది. సుమారు 18 ఏళ్ల క్రితం ఇళ్ల నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో, ప్రస్తుతం గ్రామాభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ తీర్మానం ప్రకారం సదరు స్థలంలో పంచాయతీ భవనం, మహిళా సంఘం భవనం, మరియు శుద్ధి చేసిన నీటి ప్లాంట్ నిర్మించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా పంచాయతీ భవనం, మహిళా సంఘం భవన నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభమై కొనసాగుతున్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ స్థలంలో అధికారికంగా భాగ్ బండార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో తండా వాసులందరూ కలిసి అక్కడ సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మించాలని నిర్ణయించగా, గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అడ్డుకుంటున్నారని తండా వాసులు ఆరోపిస్తున్నారు. తండాలో మొత్తం 120 కుటుంబాలు ఉండగా, కేవలం 20 కుటుంబాలకు చెందిన వారే ఈ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నారని వారు పేర్కొన్నారు. గత పాలకుల కాలం నుండి సాగుతున్న ఈ వివాదంపై ఉన్నతాధికారులు స్పందించి, తండా వాసుల మనోభావాలకు అనుగుణంగా గుడి నిర్మాణానికి సహకరించాలని వారు కోరుతున్నారు. ఈ మేరకు డిప్యూటీ తాసిల్దార్ కు కు వినతి పత్రం సమర్పించారు.

# అరెస్టులు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు

-ఆశా వర్కర్ల అక్రమ అరెస్ట్

ప్రభాత వార్త కోనరావుపేట:



ఆశ వర్కర్ల పట్ల ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే వెంటనే సమస్యలనుపరిష్కరించాలి. కోనరావుపేట మండల ఆశ వర్కర్లు అన్నారు శనివారం ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లనుపరిష్కరించాలని ఆశా వర్కర్ల చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ మహాధర్నా వెళ్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టులు చేశారని అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆశా వర్కర్ల పై చిత్తశుద్ధి లేదని తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల జరుగుతున్న ఈ సందర్భంగా ప్రభుత్వం ఎన్నికల ముందు కాంగ్రెస్ అధికారంలో కి వస్తే ఆశా వర్కర్ల కి నెలకి 18 వేల రూపాయల ఫిక్స్ వేతనాన్ని ఇస్తామని, పని భద్రత కల్పిస్తామని అనేక హామీలు ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 27 నెలలు అవుతున్న హామీని అమలు చేయలేదని ఆశాలకు రావలసిన పారితోషకాలు కూడా సకాలంలో ఇవ్వకుండా అన్యాయం చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకవైపు ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి నిరసన, ధర్నా తెలియజేసే హక్కు కల్పిస్తున్నామని ప్రకటనలు చేస్తున్నారు కానీ ఆశాలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే డిమాండ్లనుపరిష్కరించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఆశ వర్కర్లు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి మాజీ జెడ్పిటిసి పరామర్శ

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని శనివారం రాత్రి చందుర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ పరామర్శించారు, శ్రీనివాస్ సోదరులు శ్రీధర్, శ్రీకాంత్ ల ను ఓదార్చి ధైర్యం చెప్పారు, నాగం కుమార్ వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏనుగుల లచ్చిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోసికంటి ప్రభాకర్ నాయకులు ఎండి అన్వర్, ఎదురుగట్ల అజయ్, లాండే సత్యం ఉన్నారు.

## కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి

తిరుమలలో మొక్కుకున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి



గోదావరిఖని ,ప్రభాతవార్త: తెలంగాణలో కాంగ్రెస్ పాలన నుంచి ప్రజలను విముక్తి చేసి మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. ఏడు శనివారాల దర్శనం మొక్కులో భాగంగా నాలుగో శనివారం సందర్భంగా కోరుకంటి చందర్ అలిపిరి నుంచి కాలినడకన తిరుమల కొండపైకి చేరుకున్నారు. సుమారు నాలుగు గంటల పాటు మెట్లు ఎక్కి శ్రీవారిని దర్శించుకుని తలనీలాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని, అలాగే తాను రామగుండం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

## నాయీబ్రాహ్మణుల విద్యుత్ సెగ

ఎమ్మెల్సీ ఎల్. రమణకు వినతి

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణ నాయీబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు శనివారం రోజున ఎమ్మెల్సీ ఎల్. రమణను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయీబ్రాహ్మణ, రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందజేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంగలి షాపులకు, ఇస్త్రీ షాపులకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సబ్సిడీని అమలు చేశారని, అయితే ప్రభుత్వం మారిన తర్వాత గత కొంతకాలంగా ఈ సబ్సిడీ నిధులు విడుదల కావడం లేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రతి షాపుకు సుమారు 20 వేల నుండి 40 వేల రూపాయల వరకు విద్యుత్ బిల్లుల బకాయిలు పేరుకుపోయాయని వివరించారు. బకాయిలు చెల్లించాలని విద్యుత్ అధికారులు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ సమస్యపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ ఎల్.రమణ ఉచిత విద్యుత్ సబ్సిడీ బకాయిల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వృత్తిదారులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అయిల్నేని వెంకటేశ్వర్ రావు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, 7వ వార్డు కౌన్సిలర్ కోరుకంటి రాము, నాయీబ్రాహ్మణ సేవా సంఘం నాయకులు గంగిపెల్లి వేణుమాధవ్, శేఖర్, పెండెం చిన్న గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాజీపేట అంగన్వాడిలో ఆనంద వేడుకలు

ఘనంగా అక్షరాభ్యాసం, అన్నప్రాసన, శ్రీమంతం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:





వేములవాడ రూరల్ మండలంలోని హనుమాజీపేట గ్రామంలో అంగన్వాడి సెంటర్–2లో అక్షరాభ్యాసం, అన్నప్రసన్న మరియు శ్రీమంతం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చిన్నారుల విద్యారంభానికి సూచికగా అక్షరాభ్యాసం చేయించగా, బాలల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అన్నప్రసన్న నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేసి ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంగా పిల్లలు, గర్భిణీలు మరియు బాలింతలకు పండ్లు, న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేసి, పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. తల్లులు, కుటుంబ సభ్యులకు ఆరోగ్యకరమైన ఆహారం, పరిశుభ్రత, బాలల సంరక్షణపై అంగన్వాడి సిబ్బంది సూచనలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ జంకే మధు, ఉప సర్పంచ్ అవునూరి శంకరవ్వ, వార్డు సభ్యులు గొరె నరసవ్వ, జంకే లావణ్యతో పాటు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో ఇలాంటి సామాజిక, ఆరోగ్య కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని వారు సూచించారు.

# కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

రామగిరి ప్రభాతవార్త:

సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీబీజీకేఎస్ ఫిట్ సెక్రెటరీ గిటుకు శ్రీనివాస్ అన్నారు. శనివారం రామగుండం ఆర్ జి 3, ఓ సి పి 1, సైడ్ ఆఫీస్ లో తెలంగాణ బొగ్గు గ ని కార్మిక సంఘం ఫిట్ సెక్రటరీ గిటుకు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యోగులందరికీ నల్ల బ్యాడ్జీలు ధరించి మేనేజర్ ఆర్. పాపయ్య వినతి పత్రం అందజేశారు. గత సంవత్సర కాలంగా కారుణ్య నియామకాలను నిలిపివేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి ఉద్యోగులను మోసం చేసిందని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ, ఐఎన్టియుసి యూనియన్ అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కి రెండేళ్ల పాలనలో, కేసీఆర్ అమలు చేసిన కారుణ్య నియామకాలను బొంద పెట్టిందని, గడిచిన రెండేళ్లలో సింగరేణి ఉద్యోగులకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు చేయకపోగా గతంలో ఉన్న వాటిని ఊడగొట్టారని, డిసెంబర్ 23 సింగరేణి డే, కొత్త సంవత్సర క్యాలెండర్ లాంటి చిన్న వాటిని కూడా సాధించలేక పోయారని ఇప్పటికీ కూడా మా ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపడుతుం దని, ఉద్యోగుల సొంత ఇంటి కల నెరవేర్చుతామని, పెర్క్స్ పై రద్దు చేస్తామని చెబుతూ ఉద్యోగు లను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్ రెడ్డి, బేస్ వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ భోగం పూర్ణాకర్ ,ఫిట్ సెక్రటరీలు సైన్ల సత్యనారా యణ, శ్రీనివాస్, చుక్కల కుమార్, మల్లేశం, సెంట్రల్ కమిటీ నాయకులు కే. శ్రీకాంత్ రావు, డివిజన్ కమిటీ నాయకులు అల్లం తిరుపతి, మైపాల్ రెడ్డి, టి. ప్రవీణ్, పిట్ కమిటీ నాయకులు కే రవి, జి. రవీందర్, వేణు గోపాల్, మహేందర్, ప్రవీణ్, వీరితోపాటు అధిక సంఖ్యలో ఉద్యోగులు మహిళా ఉద్యోగులు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.



# నైపుణ్యాభివృద్ధితో ఉపాధి అవకాశాలు

మంథని రూరల్ ప్రభాతవార్త:


విద్యార్థులు చదువులతోపాటు నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు పొందవచ్చునని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. జై కిషన్ ఓజా తెలిపారు. శనివారం మంథని మండలం మల్లేపల్లి గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంటర్ప్రెన్యూర్షిప్ అభివృద్ధిపై 3 రోజుల శిక్షణా కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డా. జై కిషన్ ఓజా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కళాశాలలో మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ ఉమేష్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉద్యోగాల కోసం వెంపర్లాడకుండా తమలో ఉన్న జ్ఞానాన్ని అభివృద్ధి పరచుకొని మంచి ఆలోచనలతో కొత్త కొత్త వ్యాపారాలను ప్రారంభించడం ద్వారా కొత్త ఉద్యోగాల సృష్టి చేయవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంథని మునిసిపల్ చైర్ పర్సన్ ఒడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశ భవిష్యత్తుకు కీలకమని కావున విద్యార్థులందరూ చదువులతో పాటు ఉపాధి అవకాశాల గురించి ఆలోచించాలని తద్వారా ఉద్యోగం చేయాలనే ఆలోచన విరమింప చేసుకొని కొత్త ఉపాధి మార్గాల సృష్టికి కారకులు కావచ్చునని తెలియజేశారు. అలాగే కళాశాల అభివృద్ధికి అవసరమైన మోలిక సదుపాయాల కల్పనకు మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరింప చేస్తామని తెలియజేశారు. తదనంతరం ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ ప్రతినిధిగా రిసోర్స్ పర్సన్గా హాజరైన డా. మనోహర్ ఎంటర్ప్రెన్యూర్ షిప్ డెవలప్మెంట్ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఎంటర్ప్రెన్యూర్ నవకల్పనలు, రిస్క్ టేకింగ్, అవకాశాల గుర్తింపు, మార్కెట్ పరిశోధన, అవకాశాల సృష్టి, స్వాట్ విశ్లేషణ ల గురించి సవివరంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ సహిందర్రెడ్డి, కౌన్సిలర్ వంశీ, మల్లేపల్లి సర్పంచ్ సత్యనారా యణ, ఉప సర్పంచ్ రాయలింగు , పూర్వ విద్యార్థుల మండలి అధ్యక్షులు కొండల మారుతి, కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ పర్షయ్య ,ఐక్యుఏసీ కోఆర్డినేటర్ కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ, చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, ఫర్జానా, మానస, రజిత, దుర్గం కృష్ణ, శేఖర్, శ్రీధర్, సుధాకర్, రాజు సురేష్, దుర్గ రాజు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని తిరుమలలో మొక్కుకున్న

### మాజీ ఎమ్మెల్యే కోరుకంటి

గోదావరిఖని ,ప్రభాతవార్త:



తెలంగాణలో కాంగ్రెస్ పాలన నుంచి ప్రజలను విముక్తి చేసి మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆకాంక్షి ంచారు. ఈ మేరకు ఆయన తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. ఏడు శనివారాల దర్శనం మొక్కులో భాగంగా నాలుగో శనివారం సందర్భంగా కోరుకంటి చందర్ అలిపిరి నుంచి కాలినడకన తిరుమల కొండపైకి చేరుకున్నారు. సుమారు నాలుగు గంటల పాటు మెట్లు ఎక్కి శ్రీవారిని దర్శించుకుని తలనీలాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని, అలాగే తాను రామగుండం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. తనను నమ్ముకున్న ప్రజల సమస్యలు పరిష్కరించే శక్తిని ప్రసాదించాలని, నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండేలా దీవించాలని వేడుకున్నానని పేర్కొన్నారు. రామగుండం ప్రాంత అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం దేవుని ఆశీస్సులు కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

## రామలక్ష్మణ జానకి... జై బోలో హనుమాన్‌కి

### -ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి శోభయాత్ర



మంథని ప్రభాతవార్త:

రామలక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కు అనే నినాదంతో శ్రీ ఆంజనేయస్వామి దీక్షా పరులు ఘనంగా ఆంజనేయస్వామి శోభా యాత్ర నిర్వహించారు. శనివారం మంథని పట్టణం ప్రముఖ దేవాలయమైన అయ్యప్ప దేవాలయం నుండి శ్రీ ఆంజనేయ స్వామి శోభా యాత్ర మంథని పురవీధుల్లో కొనసాగింది. ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిమ నాంపల్లి రమేష్ భక్తుడు అత్యంత సుందరంగా పుష్పాలతో అలంకరించారు. శ్రీ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిమ ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుంది. శ్రీ ఆంజనేయ స్వామి దీక్షా పరులు ఎంతో వైభవంగా రామనామ కీర్తనలతో భజన పాటలతో నృత్యాలతో భక్తి భావంలో మునిగితేలారు. శోభయాత్ర కన్నుల పండగగా మంథని పురవీధుల్లో కొనసాగింది. శోభయాత్ర సందర్భంగా మంథని పురవీధులు మొత్తం కాషాయపు రంగుతో అద్దినట్టు ఉంది. భక్తి భావంతో కొనసాగిన శ్రీ ఆంజనేయ స్వామి శోభయాత్ర ఆద్యాంతం ఆకట్టుకుంది.



మంథని వార్త

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని మొగుళ్ళపల్లి గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లినేని బుచ్చారావు, కేడీసీసీ మాజీ డైరెక్టర్ రాంపల్లి గోపాలరావులకు అత్తమ్మ అయిన పడిదెల సమ్మక్క అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, ముత్తారం మండలం మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం శనివారం పరామర్శించారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు గాదం శ్రీనివాస్, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాటిపాముల శంకర్, కేవీ చారి, గుడి కొండాల్ రెడ్డి పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం

### గ్రామ సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్

### రూ.10లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం

ముత్తారం, ప్రభాతవార్త:



గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యమని గ్రామ సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ అన్నారు. ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ పంచాయతీ పరిధి శుక్రవారంపేటలో రూ.10లక్షల ఈ.జి.ఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పనులను సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ శనివారం ప్రారంభించారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు సహకారంతో ఈ సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు. నిధులు మంజూరు చేయించిన మంత్రికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యుడు తాళ్లపల్లి కుమార్, ఉపసర్పంచ్ దొంతుల రాకేష్, వార్డు సభ్యులు దాంపల్లి సారయ్య, కోమల తిరుపతి, కళావేనా దేవరాజ్, నాయకులు సాల్పులా సారయ్య, రాజయ్య, బూర్ల మధుకర్ తదితరులున్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరి వేయించాలి

### సర్పంచ్ ఇల్లందుల సంజీవ్

**రామగిరి ప్రభాతవార్త:** పశువు లకు గాలికుంటు నివారణ టీకాలు రైతులు తప్పనిసరి వేయించాలని గ్రామ సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ అన్నారు. శనివారం రామగిరి మం డలం ఆదివారం పేట గ్రామంలో బేగంపేట పశు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన పశు వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశు వైద్య సి బ్బంది గ్రామంలోని పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరి గింది. ఈ కార్యక్రమంలో మేకల శ్రీశైలం, కొమ్ము రాజ కొమురయ్య ,కుర్ర చిన్న కొమురయ్య, జక్కుల దణేష్ .పశు వైద్య సిబ్బంది ఎస్ నారా యణ,అత్తే మల్లికార్జున్ గోపాల మిత్రులు కత్తెర్ల విజయ్, కుంట కుమార్ పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా సంక్షేమ శాఖలో తూతూ మంత్రంగా విచారణ

రెండేళ్ల తర్వాత నిద్రలేచిన అధికారులు అంగన్‌వాడీల ఆగ్రహం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:




జగిత్యాల జిల్లా సంక్షేమ శాఖలో గత కొంతకాలంగా కొనసాగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ పేరిట అధికారులు కాలయాపన చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రెండు సంవత్సరాల క్రితం జిల్లా సంక్షేమ అధికారి భువనగిరి నరేష్‌పై అంగన్‌వాడీ టీచర్లు మహిళా కమిషన్‌కు చేసిన ఫిర్యాదుపై శనివారం నామమాత్రపు విచారణ జరగడం చర్చనీయాంశంగా మారింది.ఐసీడీఎస్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి ఆధ్వర్యంలో శనివారం విచారణ నిర్వహించారు. అయితే,విచారణకు వచ్చిన అంగన్‌వాడీ టీచర్లను విద్యార్థుల బెంచీలపై కూర్చోబెట్టి, తెల్లకాగితాలు ఇచ్చి ఫిర్యాదులు రాయించుకుని వెళ్లడంపై టీచర్లు మండిపడుతున్నారు."రెండేళ్ల క్రితం ఫిర్యాదు చేస్తే,ఇప్పుడు వచ్చి ఏం రాయమంటారు?"అంటూ కొందరు టీచర్లు విచారణాధికారితో వాగ్వివాదానికి దిగడం అక్కడ నెలకొన్న పరిస్థితికి అద్దం పడుతోంది.సదరు జిల్లా అధికారి తనపై ఉన్న ఆరోపణలను ఉన్నతాధికారుల వద్ద తన పలుకుబడిని ఉపయోగించి తొక్కిపెట్టారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.గత కొన్ని నెలలుగా జిల్లా సంక్షేమ శాఖ అనేక అవినీతి కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా మారిందని, సదరు అధికారి వల్ల అనేక అక్రమాలు సాగుతున్నాయని జిల్లా వ్యాప్తంగా చర్చ జరుగుతోంది.బాధితులు మొత్తుకుంటున్నా, ఉన్నతాధికారులు మాత్రం ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# మారుమోగిన రామనామం

## -ఆధ్యాత్మిక శోభతో పులకించిన కుమ్మరికుంట

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ వేదికగా శనివారం హనుమాన్ శోభాయాత్ర అత్యంత కన్నుల పండువగా, ఆధ్యాత్మిక ఉత్తేజంతో కొనసాగింది.వేకువజామునే ఆలయంలో స్వామివారికి శాస్త్రోక్తంగా చందనోత్సవ పూజలను నిర్వహించడంతో వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ పవిత్ర కార్యక్రమంలో హనుమాన్ మాలధారులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు.అనంతరం గ్రామంలోని ప్రధాన పురవీధుల గుండా హనుమాన్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగింది.రంగురంగుల పూలతో అలంకరించిన వాహనాలు, భజన కీర్తనలు, జై శ్రీరామ్ నినాదాల మధ్య కుమ్మరికుంట వీధులన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.మాలధారులు భక్తి పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ ఊరేగింపులో ఉత్సాహంగా ముందుకు సాగారు.ఈ శోభాయాత్రను తిలకించేందుకు గ్రామ ప్రజలు, భక్తులు ఇళ్ల ముందు నిలబడి స్వామివారికి హారతులు పట్టి మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామస్తులందరూ ఐకమత్యంతో పాల్గొన్న ఈ వేడుకలో ఎటు చూసినా కాషాయ జెండాలు, ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసింది. యువత, మహిళలు, వృద్ధులు సైతం అధిక సంఖ్యలో తరలివచ్చి హనుమంతుడి కృపాకటాక్షాల కోసం ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మాలధారులు క్రమశిక్షణతో వ్యవహరించారు.చివరగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేయడంతో ఈ ఆధ్యాత్మిక ఉత్సవం అత్యంత వైభవంగా ముగిసింది.ఈ కార్యక్రమం కుమ్మరికుంట గ్రామ చరిత్రలో ఒక మధుర స్మృతిగా నిలిచిపోతుందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# స్వచ్ఛ సుల్తానాబాద్ దిశగా మరో ముందడుగు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

మున్సిపల్ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా 7, 8 వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌ను శనివారం నిర్వహించారు. పట్టణ పరిశుభ్రతను మెరుగుపరచడం, ప్రజల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ రమేష్ హాజరయ్యారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు వారు వార్డుల్లో పర్యటించి పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ పట్టణాన్ని శుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, తడిపొడి చెత్తను వేర్వేరుగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని సూచించారు. అలాగే మున్సిపాలిటీ చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు.మున్సిపల్ వైస్ చైర్మన్




అంతటి పుష్పలత మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకర జీవనానికి ఎంతో అవసర మని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ రమేష్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో ఈ తరహా ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయని, పారిశుధ్యంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ డ్రైవ్‌లో భాగంగా రహదారులు, కాల్వలు, చెత్త కుప్పలను శుభ్రపరచడం, మురుగునీటి నిల్వలను తొలగించడం, చెట్ల చుట్టూ పేరుకుపోయిన చెత్తను తొలగించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పరిసరాలను శుభ్రపరిచారు

# కొక్కు గంగాధర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ ఎల్ రమ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణ బిజెపి అధ్యక్షులు కొక్కు గంగాధర్ మాతృమూర్తి కొక్కు హనుమక్క ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం రోజున వారి నివాసానికి చేరుకున్న ఎమ్మెల్సీ ఎల్ రమణ గంగాధర్ ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.హనుమక్క మృతి పట్ల ఎమ్మెల్సీ ఎల్ రమణ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు.ఈ పరామర్శలో ఎల్ రమణ వెంట మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ, మాజీ పాక్స్ ఛైర్మన్ సాగి సత్యం రావు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ దయ్యాల మల్లారెడ్డి, పులి మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ ఎల్.రమణ హామీ

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**జగిత్యాల జిల్లా కేంద్రంలోని నూకపల్లి అర్బన్ ఇందిరమ్మ డబుల్ బెడ్రూమ్ కాలనీ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పద్మశాలి సేవా సంఘం కార్యవర్గ సభ్యులు శనివారం ఎమ్మెల్సీ ఎల్.రమణను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.కాలనీలో తాగునీరు,డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని,రోడ్లు,విద్యుత్ సౌకర్యం వంటి ప్రాథమిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్సీకి వివరించారు.ముఖ్యంగా చెత్త నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కాలనీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి,మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.వినతిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ ఎల్. రమణ మాట్లాడుతూ ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు ఆయిల్నేని వెంకటేశ్వర్ రావు,ఆయిల్నేని ఆనంద్ రావు,తేలు రాజు, గంగాధర్,అనంతుల గంగారెడ్డి,కౌన్సిలర్ తోట హరీష్,గంగిపెల్లి శేఖర్,పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ నాగభూషణం,కార్యవర్గ సభ్యులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త



# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

ధర్మపురి,ప్రభాతవార్త:



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కమలాపూర్ గ్రామ సర్పంచ్ కుమ్మరి తిరుపతి అన్నారు. కమలాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఆకుల హర్షిత్,సంబెట వర్షిని,సంబెట రచన,బడుగు రుతిక్ లు గురుకుల పాఠశాలలో సీట్లు సాధించడంతో శనివారం సదరు విద్యార్థులను పాఠశాలలో వార్డు సభ్యులతో కలిసి ఆయన అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో చదువుతూ, గురుకుల పాఠశాలలో సీట్లు సాధించడం అభినందనీయమని, ఇందులో పాఠశాల ఉపాధ్యాయుల పాత్ర సైతం కీలకమని అన్నారు. అలాగే సదరు విద్యార్థులకు డిక్షనరీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్, వార్డు సభ్యులు కరుణాకర్, లక్ష్మణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నృసింహాలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి,ప్రభాతవార్త:



పాల్గుణ శుద్ధ దశమి సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకోవడంతో దేవాలయంలో శనివారం భక్తుల రద్దీ ఏర్పడింది. వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు స్థానిక పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంతో పాటు అనుబంధ దేవాలయాలను దర్శించుకుని,మొక్కులు చెల్లించుకున్నారు.

# స్త్రీనిధి పురస్కారాల్లో పెద్దపల్లి జిల్లా ప్రభంజనం

రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

స్త్రీనిధి రుణాల పంపిణీ రికవరీలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అరుదైన పురస్కారాలను సొంతం చేసుకుంది. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన స్త్రీనిధి 13వ జనరల్ బాడీ సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ చేతుల మీదుగా ఈ అవార్డులను ప్రదానం చేశారు. మున్సిపల్ పరిధిలో (మెప్మా) రుణాల పంపిణీ, వసూళ్లలో అగ్రస్థానంలో నిలిచినందుకు గాను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె. అరుణ శ్రీ ఈ ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. అలాగే, గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీనిధి కార్యకలాపాలను విజయవంతంగా అమలు చేసినందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారిణి ఎం. కాళిందికి పురస్కారం లభించింది. ఇదే వేదికపై అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి బి. రవీందర్, జిల్లా వ్యాప్తంగా సెర్ప్, మెప్మా విభాగాల్లో విశేష కృషి చేసిన స్త్రీనిధి రీజినల్ మేనేజర్ ఆర్. దుర్గా ప్రసాద్‌లు కూడా తమ అత్యుత్తమ పనితీరుకు గాను అవార్డులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో, సెర్ప్, మెప్మా మరియు స్త్రీనిధి సిబ్బంది అందరి సమష్టి కృషి వల్లనే పెద్దపల్లి జిల్లాకు ఈ రాష్ట్రస్థాయి గుర్తింపు లభించిందని అధికారులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.



# ఘనంగా వీర హనుమాన్ విజయ యాత్ర

- వేలాదిగా తరలివచ్చిన అంజన్న స్వాములు
- జైశ్రీరామ్ నామస్మరణతో మార్మోగిన కోరుట్ల పట్టణం

కోరుట్ల, ప్రభాతవార్త :







స్వామిభక్తి పరాయణుడు, శ్రీరామకార్య దీక్షాదారుడు, చిరంజీవి అంజనీపుత్రుడు శ్రీవీరాంజకేయుడిని ఆదర్శంగా తీసుకోని స్వామి జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా హిందూ యువత జై శ్రీరాం నినాదాలలో ధర్మరక్షణకై వేలాది నగరాలలో నిర్వహిస్తున్న శ్రీ వీర హనుమాన్ విజయ యాత్ర కోరుట్ల పట్టణంలో శనివారం ఘనంగా జరిగింది. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ప్రారంభమైన ఈ యాత్ర కార్గిల్ చౌరస్తా, కల్లూరు రోడ్డు, అంబేద్కర్ చౌరస్తా నుండి జగ్జీవన్ రావు విగ్రహం నుంచి శ్రీ వెంకటేశ్వర ఆలయం వరకు శోభయామానంగా జరిగింది. ఈ వీర హనుమాన్ విజయ యాత్రలో వేలాది మంది గా హనుమాన్ దీక్ష పరులు హాజరై నృత్యాలు చేపట్టారు. వీరుతోపాటు పట్టణంలోని యువత మహిళలు పెద్ద ఎత్తున చేరుకొని చేపట్టిన జైశ్రీరామ్ నినాదాలతో కోరుట్ల పట్టణం మార్మ్రోగింది. సనాతన ధర్మ పరిరక్షణ, మత మార్పిడి, గోహత్య లవ్ జిహాద్ పేరా జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కంకణ బద్ధులై ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, బిజెపి, ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో పాటు హనుమాన్ దీక్షపరులు, పట్టణ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# శునకం 130 కి.మీ నడక

- అదిలాబాదు నుండి అంజన్న చెంతకు
- భక్తులతో నడిచి వచ్చిన శునకం
- 130 కిమీ పాదయాత్రలో కొండగట్టుకు చేరిన వైనం

మల్యాల/ ప్రభాతవార్త:




అదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ కు చెందిన హనుమాన్ దీక్ష పరులు తమ మండల దీక్ష పూర్తి చేసుకుని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి క్షేత్రానికి దర్శనానికి పాదయాత్ర గా బయలుదేరగా, మార్గమధ్యలో బిక్ష చేస్తున్న సందర్భంలో ఓ శునకానికి వారు ఓ బిస్కెట్ ప్యాకెట్ ను అందించారు, దీంతో వారి పై మనసు పారేసుకున్న ఆ శునకం కొండగట్టుకు నడిచి వెళుతున్న వారి వెంట ప్రయాణం కొనసాగించింది, ఇలా ఏకంగా ఆదిలాబాద్ నుండి కొండగట్టుకు సుమారు 130 కిమీ దూరం వారితో నడిచి వచ్చింది, శునకం కొండగట్టుకు పాద యాత్రలో భాగంగా భక్తులతో రావడం అందరిని ఆశ్చర్యపరిచింది, ఈ శునకం 5 రోజులుగా పాదయాత్ర చేస్తున్న దీక్ష స్వాములను వదిలిపెట్టకుండా వారితోనే ఉంటూ పాదయాత్రలో పాల్గొనడం విశేషం, అంతేకాకుండా భక్తులు చేపట్టిన పాదయాత్ర నేడు కొండగట్టుకు చేరుకోగా, శునకం కాళ్లకు వాపులు రాగా దీక్ష పరులు దాని కాళ్లకు సాక్స్ తొడిగించి ఆహారాన్ని అందించడంతో కొండగట్టు అంజన్న క్షేత్రానికి పాదయాత్రలో పాల్గొని తన భక్తి భావాన్ని చాటుకొనడం పలువురిని ఆశ్చర్యపరిచింది,, ఈ శునకం తన మానవత్వం, భక్తి భావాన్ని ప్రదర్శించడం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

# పల్లెల్లో కానరాని ఈపంచాయతీల పాలన

- సర్పంచుల రాకతో గాడిలో పడేనా.?
- ఉత్స విగ్రహాలుగా కంప్యూటర్లు!
- కొన్ని గ్రామాలలో కంప్యూటర్లు మాయం

ప్రభాతవార్త కోనరావుపేట



గ్రామాల్లో నివసించే ప్రజల బాదలను స్థానికంగా తక్షణమే తీర్చే మొదటి మొట్టు గ్రామ పంచాయతీలు అలాంటి గ్రామ పంచాయతీలు ప్రజలకు మరింతగా దగ్గరగా ఉంచటం కోసం వాటిని సాంకేతిక పరి జ్ఞానం జోడించే ఉద్దేశంతో ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం ఈ పంచాయతీ విధానాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. దీనిద్వారా సనుల్లో పారదర్శకత పెంచడం తో పాటు పంచాయతీలు తమకు వచ్చే నిధుల వివ రాలను నేరుగా తెలుసుకోనే ఆవకాశం ఉంటుంది పంచ యతీకి వచ్చిన విధుల వివరాలను ఆన్లైన్ చేయడం. ఇళ్ల వివరాల ప్రొఫైల్ తయారు చేయడం, నేషనల్ పంచా యతీ పోర్టలకు అనుసంధానం కావడం జరుగీది అలాగే గ్రామ ప్రజలకు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం అనుమతులు, పన్నుల వసూలతో పాటు విడుతల వారీగా మీసేనలోని 60 సేవల ను ఈపంచాయతీ ద్వారా అందించి గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజల వద్దకు పాలన అందాలనే లక్ష్యంతో ఎంతో ఆర్భాటంగా ఈ పంచాయతీ విధానం ప్రవేశపెట్టడం జరిగుంది దీనికోసం మొదటి విడుతలో మండల కేంద్రం తో పాటు నిమ్మ పెల్లి , కొలనూరు గ్రామాలను ఈ పంచాయతీలుగా మార్చడంతో పాటు వాటి నిర్వహణ కోసం ఓ ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించడం జరిగింది. అయితే కొలనూరు నిమ్మ పెల్లి గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం లేని కారణంగా కొనరావుపేట నుంచే అమలు చేశారు. మళ్లీ రెండో విడత లో 10 గ్రామా లను ఈ పంచాయతీలకు ఎంపిక చేసి కంప్యూటర్లను అందిం చింది. మండలంలో మొత్తం10 గ్రామ పంచాయతీలను ఈ పంచాయతీలు మార్చి కంప్యూటర్లు, ఇతర సామగ్రి అందించారు. అయితే ఏజెన్సీ వాళ్ళు గ్రామాల్లో వసతులు లేవని మండల కేంద్రంలో అమర్చి 4గురు ఆపరేటర్ల ద్వారా విధులు నిర్వహించారు ఆ కంప్యూటర్లను మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో అ మార్చి ఆపరేటర్లచే గ్రామ ఈ పంచాయతీ కార్యక్రమాలు చేపట్టారు ఇంటర్నెట్ సౌకర్యం ఉన్న కొన్ని గ్రామాలలో కంప్యూటర్ పరికరాలను ప్రభుత్వం అందించింది కొన్ని రోజులు పంచాయతీ కార్యదర్శి ఈ పంచాయతీ ఆపరేటర్లచే విధులు నిర్వహించారు మండలంలో 2 సెక్టార్లను చేసి ఆపరేటర్ల ద్వారా 28 గ్రామపంచాయతీలకు అందించారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఆనంతరం కేసీఆర్ ప్రభుత్వం మిషన్ భగీరత పైపులైన్ల కోసం వేసిన గుంతల్లో ఇంటర్నెట్ కేబుల్ ను కూడా అమర్చారు ఇంటర్నెట్ కు ప్రత్యేక కేబుల్ వేసి వదిలేశారు వదిలేసి 10 ఏళ్లు గడుస్తున్న ఇంటర్నెట్ వసతులు, కంప్యూటర్ అపరేటర్ల నియామకం జరగలేదు నేటికి పల్లెల్లో ఈ పంచాయతీ విధానం కానరాని పరిస్థితి నెలకొంది. గ్రామ పంచాయతీలకు దశల వారీగా కంప్యూటర్లను అందించినా ఆ కంప్యూటర్ల జాడ లేదు కొన్ని గ్రామపంచాయతీలో కానరాకుండా పోయాఈ గ్రామపంచాయతీకి ఇచ్చిన కంప్యూటర్లు కానరాకుండా పోయాయి పంచాయతీ కార్యదర్శులు గతంలో ఉన్న కార్యదర్శికే తెలుసు అంటూ వదిలేసుకుంటున్నారు ఈ కంప్యూటర్లనుఅమ్ముకున్నారా గ్రామపంచాయతీ అధికారులకు మాత్రమే తెలుసు అని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు

## -ఇద్దరు ఆపరేటర్లతో 28 గ్రామాల సేవ

రాష్ట్ర ప్రభుత్వం ఈ పంచాయతీ వ్యవస్థను రద్దు చేయడానికి ప్రయత్నం చేస్తుంది మొత్తం 28 గ్రామపంచాయతీ లకుగాను ఇద్దరే ఆపరేటర్లు 60 సేవలను అందించాలి. వేతనాలు రాక కొందరు ఆపరేటర్లు ఉద్యోగం వదిలి వెళ్లారు ఈ పంచాయతీ వ్యవస్థతో గ్రామాలలో ప్రజలకు సేవలు అన్ని అందుబాటులో ఉంటాయి కనుక ప్రభుత్వం వెంటనే ఈ పంచాయతీ వ్యవస్థను పునరుద్ధించాలని గ్రామాలలోని ప్రజలు కోరుతున్నారు



# నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రోడ్డు విస్తరణ, బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రహదారులు, భవనాల (ఆర్ అండ్ బీ) శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై ఆయన సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి కాటారం పరిధిలో జరుగుతున్న రోడ్డు విస్తరణ, బ్రిడ్జి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. లింగాపూర్ రోడ్డుకు సంబంధించి విస్తరణ, మీడియన్, పైప్‌లైన్ పనులు పూర్తి చేయాలని, విద్యుత్ స్తంభాల తరలింపును త్వరగా ముగించాలని అధికారులను ఆదేశించారు. పెద్దపల్లిలో నిర్మించిన ఆర్ అండ్ బీ అతిథి గృహం కాంపౌండ్ వాల్ వివరాలను ఎంబీ రికార్డులలో నమోదు చేసి బిల్లులు సమర్పించాలని తెలిపారు. మానేరు నదిపై చేపట్టిన బ్రిడ్జి టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, రోడ్ల నిర్మాణ సమయంలో తాగునీటి పైప్‌లైన్లకు నష్టం కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. మంథని అతిథి గృహ పనులు వేగవంతం చేయాలని, కునారం రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్.ఓ.బి) అప్రోచ్ రోడ్డు కోసం భూసేకరణ పూర్తయినందున నిర్మాణాల కూల్చివేత పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మంథని స్టేడియం నిర్మాణానికి అవసరమైన అనుమతులు సాధించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఈఈ భావ్ సింగ్, డీఈలు, ఏఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వేములవాడకు అన్ని జిల్లాల నుంచి కనెక్టివిటీ పెంచేలా చర్యలు

**- మంత్రి పొన్నంను కోరిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరు గాంచిన వేములవాడకు అన్ని జిల్లాల నుంచి కనెక్టివిటీ పెంచేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరారు. రాష్ట్ర అసెంబ్లీ కమిటీ హాల్ 1లో ఆర్టీసీ సమస్యలపై మూడవ రోజు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల ప్రజా ప్రతినిధులతో మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడకు సిరిసిల్ల, కోరుట్ల, జగిత్యాల, మెట్‌పల్లి డిపోల నుంచి బస్సుల సంఖ్య పెంచాలన్నారు. వేములవాడ పరిధిలోని బస్ స్టేషన్లను అభివృద్ధి చేయాలని కోరారు. కథలాపూర్ మండలం రాజారాం తండా, కథలాపూర్ కొండాపూర్ వరకు , గంభీర్‌పూర్ వరకు వస్తున్న బస్సులను మోత్కూరావుపేట, గోవిందారం వరకు సర్వీసులు పెంచాలని కోరారు.



చందుర్తి నుంచి మర్రిమడ్ల వరకు బస్సులు నడపాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభార్ చొరవతో వేములవాడ నుంచి బాండేకి ప్రారంభమైన బస్సుల వల్ల ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మేడిపల్లి మండల కేంద్రంలో ఉన్న బస్ స్టేషన్‌లో టాయిలెట్స్ నిర్మించాలని సూచించారు.